RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 118 శుక్రవారం, ఆగష్టు 22, 2025 , పేజీలు - 8 వెల : 3/-




# 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్న ప్రధాని మోదీ

**న్యూ ఢిల్లీ :** 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్న ప్రధాని మోదీభారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభిం చనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభి స్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా – సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై



ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది.ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార?ండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుంది' అని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. రేపు (ఆగస్టు 22)వ తేదీన మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ (ఎయిర్ పోర్టు)వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

# మెజార్టీ లేకున్నా పదవిలను తొలగించే బిల్లు ఎందుకు తెస్తుంది



**న్యూ ఢిల్లీ :** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగియడానికి సరిగ్గా ఒకరోజు ముందు (ఆగస్టు 20న) లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఓ బిల్లుపై ఇప్పుడు వాడివేడి చర్చ జరుగుతోంది. అదే '130వ రాజ్యాంగ సవరణ బిల్లు'. లోక్‌సభ, రాజ్యసభల్లో మూడింట రెండోవంతు మెజారిటీ ఉంటేనే రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం లభిస్తుంది. కేంద్రంలోని ఎన్‌డీఏ సర్కారుకు ప్రస్తుతం అంతటి సంఖ్యాబలం లేదు. ఐదేళ్లకు మించి శిక్షపడే కేసులతో 30 రోజులకు మించి జైల్లో ఉండే ప్రధానమంత్రి, ముఖ్యమ ంత్రులు, కేంద్ర/రాష్ట్ర మంత్రులను పదవి నుంచి తొలగించే వివాదాస్పద ప్రతిపాదన ఈ బిల్లులో ఉంది. పార్లమెంటులో మూడింట రెండోవంతు మెజారిటీ లేదని తెలిసి కూడా ఈ బిల్లును కేంద్రం ఇప్పుడే ఎందుకు తెరపైకి తెచ్చింది దీని వెనుక బీజేపీ రాజకీయ వ్యూహం ఏంటి? విపక్ష పార్టీల వాదన ఏంటి? ప్రతిపాదిత బిల్లు ముసాయిదాలోని కీలక అంశాలు ఏంటి ఈ కథనంలో చూద్దాం.ఏమిటీ '130వ రాజ్యాంగ సవరణ బిల్లు'రాజ్యాంగంలోని ఆర్టికల్ 75, ఆర్టికల్ 164, ఆర్టికల్ 239ఏఏలలో సవరణలు చేయడమే '130వ రాజ్యాంగ సవరణ బిల్లు' ప్రధాన లక్ష్యం. ఐదేళ్లకు మించి శిక్షపడే అభియోగాలతో కూడిన కేసుల్లో నిందితుడిగా 30 రోజులకుపైగా జైలులో ఉండే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర/రాష్ట్ర మంత్రులను పదవి నుంచి తొలగించాలనే కీలక ప్రతిపాదన ఈ బిల్లులో ఉంది. అంటే ఆయా కేసుల్లో వారు దోషులుగా తేలకముందే పదవుల నుంచి తప్పించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. కేవలం ఐదేళ్లకు మించి శిక్షపడే అభియోగాలతో నమోదైన కేసులు, జైలులో 30 రోజులకుపైగా ఉండటాన్ని ప్రాతిపదికలుగా చేసుకొ ని ప్రధాని, సీఎంలు, మంత్రులను తొలగించొచ్చని బిల్లులో పొందుపర్చడం గమనార్హం. ఈవిధంగా పదవిని కోల్పోయే నేతలు, జైలు నుంచి విడుదలయ్యాక మళ్లీ ఆ పదవిని చేపట్టొచ్చని కూడా బిల్లులో ప్రస్తావన ఉంది.ప్రధాని, సీఎంలు, మంత్రుల తొలగింపు– ఎందుకు'130వ రాజ్యాంగ సవరణ బిల్లు'కు సంబంధించిన లక్ష్యాలు, కారణాలను దాని ముసాయిదా బిల్లు (డ్రాఫ్ట్ బిల్)లో స్పష్టంగా ప్రస్తావించారు. "ప్రజాప్రతినిధులను ప్రజలు ఎన్నుకుంటారు. అందుకే వారు ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి. రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి ప్రజా ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి. అనుమానాలకు తావు ఇవ్వకుండా ప్రజాప్రతినిధుల ప్రవర్తనా విధానం, నడవడిక, వ్యవహార శైలి ఉండాలి" అని ముసాయిదా బిల్లులో పొందుపరిచారు. "పీఎం, సీఎంలు, మంత్రుల్లో ఎవరైనా తీవ్ర నేర అభియోగాలతో అరెస్టై జైలుపాలైతే, వారు రాజ్యాంగ నైతికతకు, సుపరిపాలన సూత్రాలకు విరుద్ధంగా నడుచుకున్నట్టు. ప్రజలు పెట్టుకున్న రాజ్యాంగబద్ధమైన విశ్వాసాన్ని ఆ నేత వమ్ము చేసినట్టు" అని ఈ బిల్లు చెబుతోంది. తీవ్ర నేర అభియోగాలతో కూడిన కేసుల్లో అరెస్టై జైలులో ఉండే మంత్రులను తొలగించేందుకు ప్రస్తుతానికి భారత రాజ్యాంగంలో ఎలాంటి నిబంధన లేదనే అంశాన్ని ఈ బిల్లు గుర్తుచేస్తోంది.


# కేటీఆర్‌కు మంత్రులు స్ట్రాంగ్ కౌంటర్



**హైదరాబాద్, ఆగస్టు 21:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటూ కేటీ ఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క మండి పడ్డారు థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడు తున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారామె. బీఆర్ఎస్–బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలి కాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు మంత్రి సీతక్క.కేటీఆర్‌పై పొన్నం ఫైర్..ఇదే సమయంలో కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.. కేటీఆర్‌పై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను మంత్రి పొన్నం ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శి ంచారు. యూరియా ఇచ్చేది రాష్ట్రమా? కేంద్ర మా? కేటీఆర్ చెప్పాలన్నారు. యూరియా ఎవరి స్తారో వారికే మద్దతు అంటే అర్థం ఏంటి? అని కేటీఆర్‌ను మంత్రి పొన్నం ప్రశ్నించారు. బీఆర్ ఎస్. బీజేపీ అభ్యర్థికే మద్దతు ఇస్తుందని కేటీ ఆ ర్‌కామెంట్స్‌నుఅర్థంచేసుకోవాల్సివస్తోందన్నారు

## ఆక్రమణలపై ఉక్కుపాదం


### – రూ.400 కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా



**హైదరాబాద్:** హైడ్రా మరోసారి ఆక్రమణలపై ఉక్కుపాదం మోపింది. అక్రమంగా నిర్మించిన నిర్మాణాలు కూల్చి వేసింది. అంతే కాకుండా.. ఎన్నో ఏళ్ల నుంచి కబ్జాలో ఉన్న భూములను కూడా రక్షించింది. ఇలా మొత్తం రూ.400 కోట్ల విలువైన ఆస్తులను హైడ్రా కాపాడింది. అంతే కాకుండా.. ఈ సారి బతుకమ్మ వేడుకలను బతుకమ్మ కుంట వద్ద నిర్వహించేందుకు అధికారులు నిర్ణయం తీసుకోగా.. ఆ పరిసర ప్రాంతాలను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. పాత్ వే, చెట్ల పెంపకం లాంటివి చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# ఏపీకి మరో భారీ ప్రాజెక్ట్

**అమరావతి, ఆగస్టు21:** ఏపీలోని పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఎం టెర్మినల్స్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఅవగాహన ఒప్పందం కుదుర్చుకుం ది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీఎం టెర్మినల్స్‌తో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదుర్చుకుంది. రామాయ పట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టుల నిర్వహణను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ చేపట్టనుంది.ఓడరేవుల్లో ఆధునిక టెర్మినల్స్ ఏర్పాటు, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.9 వేల కోట్లతో ఏపీలోని పోర్టుల్లో కార్గో



హ్యాండ్లింగ్‌తో సహా ఆధునిక టెర్మినల్స్‌ను ఏపీఎం టెర్మినల్స్ ఏర్పాటు చేయనుంది. ఏపీఎం టెర్మినల్స్ ద్వారా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## నిధులొచ్చేశాయ్ ఈసారి మేడారం జాతర

# నిరుటికెక్కుండదు

**మేడారం:** వనదేవతలు సమ్మక్క, సారలమ్మ మహాజాతర వచ్చే సంవత్సరం జనవరి 28 నుంచి 31 మధ్య జరగనుంది. ఈ 4 రోజుల పాటు జరిగే జాతరను పకడ్బందీగా నిర్వహించే ందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈసారి భారీగా నిధులు మంజూరు చేసింది. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సీతక్క మేడారంలో శాశ్వత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిసారించడంతో ఈసారి గతంతో పోల్చితే రెండింతల నిధులు మంజూరయ్యాయి. నిధుల రాకతో పనులు ఊపందుకోనున్నాయి .సీఎం, డిప్యూటీ సీఎంకు మంత్రి సీతక్క ధన్య వాదాలు : సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడా రం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామని అన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ సీఎంకు ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలిపారు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతరని, ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేసిందని వివరిం చారు.శాంతిభద్రతల పర్యవేక్షణకు రూ.14.50 కోట్లు : మహాజాతర విజయవంతంలో ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పర్యవేక్షణ చాలా కీలకం. ఇందుకోసం రూ.14.50 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. భూపాలపల్లి, హనుమకొండ, కాటారం, ఏటూరునాగారం నుంచి మేడారం వెళ్లే మార్గాలన్నింటిలో భారీ స్థాయిలో పోలీసులను మోహరించనున్నారు. వచ్చే భక్తులకు రవాణా, భోజన, విడిది సౌకర్యాలు కల్పించేందుకు ఈసారి అదనంగా రూ.2 కోట్లకు పైగా నిధులు కేటాయించారు.



# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



**ఖమ్మం:** కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్ర మాలు చేయడానికి కారణం రాష్ట్ర ప్రజల ఫలితమే అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆయన (గురువారం) తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలం గాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వ కుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేతలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ఇస్తే.. తమ ప్రభుత్వం రూ.12 వేల చోప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. పేదలకు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఈ ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని పొంగులేటి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో కోళ్ల ఫారాల్లో, రైస్ మిల్లుల్లో హాస్టల్స్ నిర్వహిస్తే.. ఈ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు.రాష్ట్రంలో యూరియా కొరతక ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమని పొంగు లేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. కేంద్రం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శిం చారు. యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిప క్షలు రాజకీయాలు చేస్తున్నాయని మండిప డ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రంలో రైతులు కష్టాలు పడుతుంటే.. చూస్తు న్నారు తప్ప ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే రైతులకు యూరియా న సరఫరా చేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థి

## సుదర్శన్‌రెడ్డి నామినేషన్

**న్యూ ఢిల్లీ :** జగదీప్ ధన?డ్ ఇటీవల ఉపరా ష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. అధికార ఎన్డీఏకూటమి తమ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ఇప్పటికే నామినేషన్ ధాఖలు చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మాజీ న్యాయ మూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరు ప్రకటించింది. ఆయన ఈరోజు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయ కురాలు సోనియా గాంధీ తో పాటు కూటమికి చెందిన 20 మంది ఎంపీలు ఆయన అభ్య ర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ సంతకాలు చేయడం విశేషం.తెలంగాణ వాసి.జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. హైదరాబాద్‌లోని ఉస్మాని యా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశా స్త్రంలో పట్టా పొందిన ఆయన, న్యాయ



వ్యవస్థలో అంచెలంచెలుగా ఎదిగారు. 2005 నుంచి 2007 వరకు గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొంది, 2007 నుంచి 2011 వరకు సుమారు నాలుగున్నరేళ్ల పాటు సేవలందించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి పదవీ విరమణ చేశాక, గోవా రాష్ట్రానికి లోకాయుక్తగా కూడా ఆయన పనిచేశారు.

## పార్లమెంట్ సమావేశాలు నిరాశపర్చాయి :

# బిఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి

**ఢిల్లీ, ఆగస్టు 21 :** పార్లమెంట్ సమావేశాలు నిరాశపర్చాయని బిఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి వ్యాఖ్యానించారు. సభా కార్యక్రమాలు ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేదని చెప్పారు. గోదావరి జలాలు, బనకచర్ల ఇష్యూపై సభలో లేవనెత్తామని తెలిపారు. 'వర్షాకాల సమావేశా ల్లో రైతుల సమస్యల గురించి చర్చ జరగాలి.. కానీ అలా జరగలేదు' అని సురేష్ రెడ్డి అన్నారు. తెలంగాణలో యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని సురేష్ రెడ్డి చెప్పారు.కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిశానని చెప్పిన సురేష్ రెడ్డి.. తెలంగాణలో యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ లోపమేనన్నారు. ఈ విషయంలో కేంద్రం కూడా సరిగ్గా వ్యవహరించాలని ఆయన కోరారు. దేశంలో ఎక్కువ పాడి ఉన్న రాష్ట్రం తెలంగాణ అని సురేష్ రెడ్డి చెప్పారు. అయితే, గత 10 సంవత్సరాలలో ఎరువుల విషయంలో ఎప్పుడూ ఇలాంటి కొరత లేదన్నారు.'లక్ష టన్నుల ఎరువులు ఇచ్చామని



కేంద్రం చెప్పింది. మా డిమాండ్ మేరకు వారం రోజుల్లో 50 వేల మెట్రిక్ టన్నులు ఇస్తామని హామీ ఇచ్చారు. షాప్ యజమానులు స్టాక్ స్టోర్ చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు నష్ట పోతున్నారు. ఇప్పటి వరకు ఒక్కరిపై చర్యలు తీసుకోలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు మా అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. మాకు తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యం. తెలంగాణ కొరకు మేము నిర్ణయం తీసుకుంటాం. ఉపరాష్ట్రపతి ఇద్దరు అభ్యర్థులు సమర్థంగా ఉన్నారు. వాళ్ళని కేవలం దక్షిణాదికి పరిమితం చేయాలనే కుట్ర జరుగుతుంది.' అని సురేష్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## ఆ కాలేజీల్లో ఫీజుల పెంపుదలపై

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు21:** ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు ప్రస్తుతం ఉన్న నిబంధనల్లో సవరణలను చేస్తూ తెలం గాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కళాశాలల్లో బోధనా ప్రమాణాలు, నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అన్న అంశాలను పరిగణలోకి తీసుకుని మాత్రమే ఫీజులు పెంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కాలేజీలు నాణ్యమైన విద్యా అందిస్తున్నాయా లేదా.. ఆ కాలేజీ విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ ఎలా ఉన్నాయి. విద్యార్థుల హాజరు శాతం ఎలా ఉంది. ఫేషియల్ రికగ్నిషన్ అమలు చేస్తున్నారా లేదా. ఆధార్ ఆధారిత పే మెంట్స్ చేస్తున్నారా లేదా. పరిశోధనలకు ప్రోత్సాహం ఉందా లేదా. ఆ కాలేజీకి జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు వచ్చాయా లేదా. తెలంగాణ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అనే అంశాలను పరిగణనలోకి తీసుకొని ఫీజులను తెలంగాణ ప్రభుత్వం నిర్ధారించనుంది.



## చెరువులు నిండడంతో కానుకుంటలో కట్టమైసమ్మకు పూజలు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామ పరిధిలోని చెరువులు కుంటలు నిండినందున గ్రామవాసులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ పలుగు గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలను ఆచరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షులు పుర్ర సురేష్, జై బిక్షపతి, వై నాగరాజు, జి మాధవరెడ్డి, ఎస్ సత్యనారాయణ, జె మల్లేష్, టి యాదిరెడ్డి, జె శేఖర్, పి గిరి, పి సీను, ఏం శీను, డి దేవరాజ్, డి సాయి, వై ప్రవీణ్, జె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా నాయక్ నాగర్ బంజారా కాలనీలో నూతన సి. సి. రోడ్ల నాణ్యత పర్యవేక్షణ

**- జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్**




**కాప్రా మండల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ నూతనంగా ప్రారంభమైన కాప్రా డివిజన్లోని నాయక్ నగర్ బంజారా కాలనీలో నూతన సి. సి. రోడ్ల నిర్మాణం పనులను కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ- నాయక్ నగర్ బంజారా కాలనీలోని గుంతలమయమైన అంతర్గత రోడ్లతో అవస్థలుపడిన కాలనీవాసులకు ఈరోజు ప్రారంభమైన అంతర్గత రోడ్ల నిర్మాణ పనులతో సమస్య తీరనుందని తెలిపారు. కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ పనులను ప్రారంభించి, నాణ్యతాప్రమాణాలు పాటించాలని సూచించారన్నారు. అలాగే డివిజన్ లోని శ్రీ నాగర్ కాలనీలోని ప్రధాన అంతర్గత దారి శ్రీరామ్ నగర్ నుండి కాప్రా తహసిల్దార్ ఆఫీస్ వరకు సి సి రోడ్డు నిర్మాణం పూర్తయినదని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి ప్రోత్సాహంతో డివిజన్ లో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్, నాయక్ బంజారా కాలనీ వాసులు పార్వతి నాయక్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## బీరంగూడలో వారాహి డయగ్నోస్టిక్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్






**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో వారాహి డయగ్నోస్టిక్స్ సెంటర్ ను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో దయగ్నోస్టిక్స్ సెంటర్లు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక పరికరాలతో ప్రజలకు తక్కువ ధరల్లో వైద్య పరీక్షలు అందుబాటులో ఉండటం స్థానికులకు ఎంతో ఉపయోగం అని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు, ప్రైవేట్ రంగం కూడా ముందుకు రావడం అబి, నందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బీరంగూడ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని బీరంగూడ చుట్టుపక్క ప్రాంతాల వారికి రేడియాలజీ గైనిక్ సేవలను అందుబాటులోకి తెచ్చామని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డయాగ్నొస్టిక్ నిర్వాహకులు అన్వేష్ రెడ్డి, కోలాన్ రామకృష్ణారెడ్డిలు తెలిపారు.

## ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు





**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- 180 మంది లబ్ధిదారులకు ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు వెన్నంటి నిలుస్తున్నాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్చెరు, రామచంద్రాపురం రెవిన్యూ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 180 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపడుచుల వివాహాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.

## గుమ్మడిదల కానుకుంట రోడ్డు ను బాగు చెయ్యండి








**- నిత్యం ప్రయాణికుల ప్రమాదాలకు నిలయంగా మారింది తొందరగా బిటి రోడ్డు నిర్మించాలి**
**- రహదారి గుండా నిత్యం ప్రయాణికుల ప్రమాదాలు పట్టించుకోని పాలకులు**
**- సిపి(ఐ)ఎం పార్టీ మండల కార్యదర్శి కె రవీందర్**

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ:** గుమ్మడిదలజికానుకుంట గుమ్మడిదల ప్రధాన రహదారి గుంతల మయమైన పాలకులు పట్టించుకోవడం లేదని సిపి(ఐ)ఎం పార్టీ మండల కార్యదర్శి కె రవీందర్ ఆధ్వర్యంలో గురువారం కానుకుంట చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన చేపట్టి తాహసిల్దార్ ఏం పరమేశం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కే రవీందర్ మాట్లాడుతూ.. గత రెండు మూడు సంవత్సరాల నుండి కానుకుంట గుమ్మడిదల ప్రధాన రహదారి గుంతల మయమై ప్రయాణికులు ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పటికీ ప్రస్తుత పాలకులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని రహదారి వెడల్పు నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి కానుకుంట గుమ్మడిదల ప్రధాన రహదారిని కేంద్ర ప్రభుత్వ నిధులు వెచ్చించి పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. రోడ్డు గుంతలను పూడ్చి దానిపై రోడ్డు వెడల్పు పనులను చేపట్టాలన్నారు. పాలకులు స్పందించలేని పక్షాన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు శ్రీధర్ రావు, బి హుస్సేన్,బి గోపాల్ రెడ్డి, ప్రభు, మరిగాని యాదగిరి, మల్లన్నగారి రమేష్, దొంతుల వీరేష్, పాల్గొన్నారు.

## ఆలోచనలకు నిర్మాణ వాస్తవికత ఎలా

**- ఆచరణాత్మక అభ్యాస అనుభవాన్ని పొందిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు**






**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** డిజైన్ భావనలు ఆలోచనల నుంచి నిర్మాణ వాస్తవికతగా ఎలా రూపాంతరం చెందుతాయో గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. సికింద్రాబాదులోని ప్రముఖ ఆర్కిటెక్ట్ ఒకరి నివాసాన్ని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మూడో సెమిస్టర్ విద్యార్థులు ఇటీవల సందర్శించి ఒక ప్రత్యేకమైన అనుభవపూర్వక అభ్యాసాన్ని నిర్వహించారు. ప్రత్యక్ష కేస్ స్టడీగా పనిచేసిన ఈ సందర్శనలో వాతావరణ-స్పందనాత్మక రూపకల్పన, సమర్థవంతమైన ప్రాదేశిక ప్రణాళిక, నిర్మాణ సామగ్రిని వినూత్నంగా వినియోగించిన తీరు, నిర్మాణ వివరాల యొక్క సూక్ష్మ నైపుణ్యాలతో పాటు నిర్మాణ సాధనలోని కీలకమైన అంశాలను విద్యార్థులు నిశితంగా పరిశీలించి, అర్థం చేసుకున్నారు. ఆలోచనాత్మకంగా రూపొందించిన ప్రదేశాలలో కలియ తిరగడం, వాస్తుశిల్పితో ముఖాముఖి మాట్లాడటం వల్ల డిజైన్ భావనలు నిర్మాణ వాస్తవికతగా ఎలా రూపాంతరం చెందుతాయో విద్యార్థులు స్వయంగా తెలుసుకున్నారు. తమ పరిశీలనలను విద్యార్థులు స్కెచ్ పుస్తకాలలో నమోదు చేసి, తరగతి గది నుంచి సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆన్-సైట్ విశ్లేషణలోకి అనువదించారు. ఈ లీనమయ్యే అనుభవం విద్యార్థుల సాంకేతిక అవగాహనను మరింతగా పెంచడమే కాకుండా, నిర్మాణ సాధనను రూపొందించే సృజనాత్మక, సందర్భోచిత కోణాలను అభినందించేలా వారిని ప్రేరేపించింది. ఆలోచనల పరస్పర మార్పిడితో సాగిన ఈ సందర్శలో విద్యార్థులు తమ అవగాహనను మరింత పెంపొందించుకోవడంతో పాటు, వాస్తుశిల్పాన్ని ప్రత్యక్షంగా చూసినప్పుడు మరింత బాగా నేర్చుకోవచ్చనే వాస్తవాన్ని మరోమారు రుజువు చేశారు.

## రైతులు కాళ్లు మొక్కే దుస్థితి కాంగ్రెస్ పాలనలోనే





**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్**

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** రైతులు కాళ్లు మొక్కే పరిస్థితి కాంగ్రెస్ పాలనలోనే రావడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని బిఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో విలేకరులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ దుర్మార్గ పాలనలో యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షంలో చెప్పులను లైన్లో ఉంచి గంటల తరబడి నిలబడినా కూడా యూరియా అందక రైతులు బాధపడుతున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితి రావడం రాష్ట్రానికి సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు యూరియా అందించే ప్రత్యేక చర్యలు చేపట్టాలని, లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసనలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో దేవేందర్ రెడ్డి, సదానంద రెడ్డి, సత్యనారాయణ, స్టార్ సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి,సూర్యనారాయణ,శ్రీనివాస్ రెడ్డి , జయపాల్ రెడ్డి, కరుణాకర్ గౌడ్, శివ, రమేష్, పాల్గొన్నారు.

# స్కాంగ్రెస్ మహా దోపిడీని ముమ్మాటికీ ఎండగడుతాం : కేటీఆర్



హైదరాబాద్ : గోదావరి జలాలతో మూసీ నదిని 365 రోజులు పారిస్తామని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా గోదావరి నీళ్లను హైదరాబాద్‌కి దగ్గర్లోని కొండపోచమ్మ సాగర్‌కి తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని కేటీఆర్ గుర్తు చేశారు. కొండపోచమ్మ సాగర్ నుండి గండిపేట చెరువుకి గోదావరి నీళ్లను తేవడానికి 2022 లోనే రూ. 1,100 కోట్లతో ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని తెలిపారు. మూసీ నదికి చేరే 2000 ఎంఎల్‌డీ మురికి నీటిని శుద్ధి చెయ్యడం కోసం మొత్తం 36 ఎస్టీపీల నిర్మాణం చేపట్టి పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మూసీలో ఐదు కిలోమీటర్ల మేర నాగోల్ ప్రాంతంలో సుందరీకరణ చేసింది, మూసీ నది ఒడ్డున ఉప్పల్ భాగాయత్‌లో శిల్పారామం ఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. మొత్తం రంగమంతా కేసీఆర్ ప్రభుత్వం సిద్ధంపార్టీ కోసం కష్టపడి పనిచేయాలని కోరారు. పార్టీలో వ్యక్తులు వస్తుంటారు. పోతుంటారు. పార్టీలు మాత్రం శాశ్వతంగా ఉంటాయని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం పార్టీను కాపాడే శక్తి కార్యకర్తలకు మాత్రమే వుంటుందని అన్నారు. అధికారంలోకి రావడం కోసం అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి చేసి, రూ. 16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే స్కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టిమేట్స్‌ని రూ. 1,50,000 కోట్లకు పెంచి తెరలేపిన మహా దోపిడీని ముమ్మాటికీ ఎండగడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. మీరు చెయ్యబోతున్న ప్రజా ధనం దోపిడీని ఖచ్చితంగా అడ్డుకుంటాం. ఢిల్లీకి మూటలు పంపుతూ పదవిని కాపాడుకోవడానికే మీరు పడుతున్న తాపత్రయం, దానికి నగర అభివృద్ధి అనే అందమైన ముసుగు అన్నీ ప్రజలు గమనిసున్నారు. ఒక వైపు నోరు తెరిస్తే కాళేశ్వరం కూలిపోయింది అని పచ్చి అబద్దాలు చెబుతూ మరోవైపు అదే కాళేశ్వరంలో అంతర్భాగం అయిన కొండపోచమ్మ సాగర్ నుండి గోదావరి నీటిని తీసుకుంటాం అని చెప్పడం కూడా విజ్ఞులైన తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు.

# అందుకే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తోంది: సీఎండీ



హైదరాబాద్, ఆగస్టు 21: విద్యుత్ షాక్ ఘటనలు సెంట్రల్ హైదరాబాద్ పరిధిలోనే చోటు చేసుకుంటున్నాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో ఏడుగురు చనిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో సీఎండీ ముషారప్ అలీ మాట్లాడుతూ.. టీవీ కేబుల్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ రెగ్యులర్‌గా కరెంట్ వైర్లకు దగ్గరగా పెట్టడంతో వర్షా కాలంలో ఇబ్బందులు తలెత్తే.. ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ అంశంపై గ్రేటర్ పరిధిలోని కేబుల్ ఆపరేటర్స్‌తో చాల సార్లు సమావేశం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా వాళ్ళు మారడం లేదన్నారు. అందువల్లే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. టీజీఎస్పీడీసీఎల్ సూచించిన ప్రమాణాల ప్రకారం కేబుల్ వైర్లు, సర్వీస్ ప్రొవైడర్లను వాడడం లేదన్నారు. ప్రస్తుతం వర్ష కాలంలో సాధ్యమైనంత వరకు జాగ్రత్తగా ఉండాలంటూ నగర వాసులకు ఆయన కీలక సూచన చేశారు. కేబుల్స్ కట్ చేయడం వల్ల ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయం చూడాలని ఇప్పటికే కేబుల్స్ ఆపరేటర్స్‌కు సూచించామన్నారు. అయితే కేబుల్స్ కట్ చేయడంపై తెలంగాణ హైకోర్టు కొన్ని కీలక సూచనలు చేసింది.. ఆ క్రమంలో కోర్టు వివరణ ఇచ్చిన తర్వాత.. తదుపరి యాక్షన్ ఉంటుందని సీఎండీ ముషారఫ్ అలీ వెల్లడించారు. కృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాద్‌లోని రామాంతాపుర్‌లో భక్తులు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో కరెంట్ షాక్ తగిలి ఆరుగురు యువకులు మరణించారు. అలాగే మరో ప్రాంతాల్లో కరెంట్ షాక్ తగిలి మరో ఇద్దరు మరణించారు. అలాగే వినాయకుడి విగ్రహం తీసుకు వెళ్తూ మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాలకు ఉన్న ఇంటర్నెట్ కేబుళ్లను తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించింది. దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ దీపాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించారు. దీంతో ప్రభుత్వ చర్యలను కేబుల్ ఆపరేటర్లు ఖండించారు. ఆ క్రమంలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీతో కేబుల్ ఆపరేటర్లు బుధవారం సమావేశమయ్యారు. వీరి మధ్య జరిగిన చర్చలు సఫలమైనట్లు వార్త కథనాలు వెల్లడించిన విషయం విదితమే.

# యూరియాతో రాజకీయాలు చేస్తున్నారు



హైదరాబాద్: తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతకు, రైతులు ఇబ్బందులు పడటానికి కేంద్రామే ప్రధాన కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని తెలిపారు. యూరియా విషయమై రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోరితే.. ప్రధాని మోదీ దాని అడ్డుకున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా యూరియా ఉత్పత్తి ఆగిపోయిందని పేర్కొన్నారు. కావాలనే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన (గురువారం) మీడియాతో మాట్లాడారు. కేంద్రం చేతకానితనంతోనే కష్టాలు..బీజేపీ నేతల మూర?పు మాటలతో బీజేపీ బలపడదని తుమ్మల నాగేశ్వర రావు హితవు పలికారు. నెలాఖరులోపు తెలంగాణకు కేటాయించాల్సిన యూరియా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం చేతకానితనంతోనే తెలంగాణకు యూరియా కష్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు వాస్తవాలు అంగీకరించాలని తెలిపారు. యూరియా కోసం కేంద్రానికి ఎన్నిసార్లు లేఖలు రాసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతగల పదవిలో ఉన్న రామ్‌చందర్‌రావు సోయిలేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేతకానితనాన్ని ఒప్పుకోలేక బీజేపీ నేతల అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొంతమంది రైతులను అడ్డుపెట్టుకుని చచ్చిన పార్టీని బతికించాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల కోసం అవాస్తవాలు మాట్లాడి మీ పార్టీల పరువు తీసుకోవద్దని తుమ్మల స్పష్టం చేశారు. యూరియా సమస్యను కొందరు రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వారిపట్ల రాష్ట్ర ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని తుమ్మల సూచించారు.

# కట్టంగూర్‌లో పోలీస్ పహారా మధ్య యూరియా పంపిణీ

- బస్తా యూరియా కోసం పీఏసీఎస్ వద్ద రైతుల నిరీక్షణ



కట్టంగూర్, ఆగస్టు 21 : కట్టంగూర్ మండలంలో యూరియా కొరత రోజురోజుకు తీవ్రతరమవుతోంది. మండలంలో 23 వేల ఎకరాల్లో చేపట్టిన వరి, 11 వేల ఎకరాల్లో చేపట్టిన పత్తి సాగుకు అవసరమైన యూరియా సరఫరా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరియా కోసం రైతులు తిండితిప్పలు వదిలి రాత్రి పగలు తేడా లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకారం పరపతి సంఘం కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారు. పీఏసీఎస్ ద్వారా ఇప్పటికే మూడుసార్లు సరఫరా చేసినా సాగు అవసరాలు తీరడం లేదు. గురువారం పీఏసీఎస్ కార్యాల యానికి ఒక లారీ లోడు 330 బస్తాల యూరియా రావడంతో రైతులు ఒక్కసారిగా అక్కడికి చేరుకు న్నారు. దీంతో తీవ్ర రద్దీ ఏర్పడింది. రైతులు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జీరాక్స్ సీరియల్‌లో పెట్టి తమ వంతు కోసం గంటల కొద్దీ నిరీక్షించారు. కొన్ని సందర్భాల్లో తోపులాట జరడగంతో పరిస్థితి అదుపులోకి తేచ్చేందుకు పోలీసులను పిలిపించి వారి పహారా మధ్య ఒక్కో రైతుకు బస్తా చొప్పున ఏఓ గిరి ప్రసాద్, సీఈఓ బండ మల్లారెడ్డి పర్యవేక్షణలో యూరియా పంపిణీ చేశారు. పనులు వదులుకుని ఇంకెన్ని రోజులు పడిగాపులు కాయాలి ? అప్పటికి చాలా మంది రైతులకు యూరియా దొరకక పోవడంతో తాము ఎన్ని రోజులు యూరియా కోసం పనులు వదులుకుని తిరగాలని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. విషయం తెలుసుకున్న మండల స్పెషల్ ఆఫీసర్ (జీఎం ఇండ్రస్ట్రీస్) సతీశ్, ఎస్ఐ మునుగోటి రవీందర్ అక్కడికి చేరుకుని రైతులకు సరిపడా యూరియా వస్తుందని, అందరికీ అందజేస్తామని చెప్పారు. రైతులు నానో యూరియాను వాడుకోవాలని, అది కూడా పని చేస్తుందని సూచించారు. మండలానికి 2,400 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు 1,800 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశామని మిగతా 600 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి గిరి ప్రసాద్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసుల పహారా మధ్య యూరియాను తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, యూరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంటే గాని దొరకని పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి





-కేంద్ర ప్రభుత్వానికి సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ డిమాండ్

హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్: దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జే ఎఫ్ఐ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేరళలోని తిరవనంతపురంలో జరిగిన మూడు రోజుల సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాల్లో సీనియర్ జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన తర్వాత పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల సీనియర్ జర్నలిస్టులతో ఏర్పడిన "సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా"(ఎస్ జే ఎఫ్ఐ) తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగింది. దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టుల పరిస్థితి దుర్బలంగా,అనిశ్చితంగా ఉందని, చాలా రాష్ట్రాల్లో,జర్నలిజం వృత్తి నుంచి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులు వివిధ అనారోగ్యాలు, కుటుంబ ఆర్థిక భారాలు,ఒంటరితనం వంటి అనేక సమస్యల మధ్య తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. సరైన ఆదాయం లేకపోవడంతో ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడం సవాలుగా మారిందని, చాలా మంది విషయంలో స్వీయ,జీవిత భాగస్వామి వైద్య ఖర్చులు భరించలేనంత ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ తీవ్రమైన పరిస్థితిని చాలా అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని, అందువల్ల సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ మొదటి జాతీయ సమావేశం దేశవ్యాప్తంగా అర్హత కలిగిన సీనియర్ జర్నలిస్టులందరినీ కవర్ చేసే జాతీయ పెన్షన్ పథకాన్ని అత్యవసరంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. ప్రస్తుత తరం సీనియర్ జర్నలిస్టులు ఎటువంటి నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించనందున, పెన్షన్ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలని, భారత ప్రభుత్వం ప్రకటనల ద్వారా మీడియా సంస్థలకు భారీగా మద్దతు ఇస్తుందని,ప్రకటన చెల్లింపులో నిర్దిష్ట శాతాన్ని సంక్షేమ పథకానికి కేటాయించవచ్చని సమావేశం సూచించింది. వృత్తి నుండి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకాన్ని దోహదపడేలా ప్రభుత్వం జర్నలిస్టు సంఘాలతో సంప్రదింపులు జరపాలని, సీనియర్ జర్నలిస్టులు నిర్ణయించి కోరితే తప్ప, ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకం వివిధ రాష్ట్రాల్లో ప్రస్తుతం అమలులో ఉన్న పెన్షన్ పథకాలను అమలు చేయకూడదని సమావేశం అభిప్రాయపడింది. జాతీయ పెన్షన్ పథకంపై సంప్రదింపులు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్ జే ఎఫ్ఐ, వివిధ వర్కింగ్ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టుల వైద్య ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని వీరిని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ ఎస్)లో చేర్చాలని సమావేశం డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు ఇతర విభాగాల వారికి ఇస్తున్న సబ్సిడీ ఆరోగ్య బీమా పథకంలో సీనియర్ జర్నలిస్టులను చేర్చాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులు చాలా కాలంగా రైళ్లలో పొందుతున్న రాయితీ ప్రయాణ సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం 2020లో తొలగించిందని, దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, రాయితీ ప్రయాణాన్ని వెంటనే పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది.

# రైతులను 'చెప్పుల పాలు' చేసిన చెత్త రికార్డు మాత్రం సీఎం రేవంత్‌దే : కేటీఆర్



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రమంతా యూరియా కోసం రైతుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద వానకు తడుస్తూ, ఎండకు ఎండుతూ గంటల తరబడి యూరియా కోసం క్యూలైన్లలో నిల్చుంటున్నారు. వనపర్తి జిల్లా ఆత్మకూర్ పీఏసీఎస్ వద్ద ఓ వృద్ధ రైతు చెప్పుల వరుస చివర్లో నేలపై పడుకొని ఉన్న చిత్రంపై కేటీఆర్ స్పందించారు. రేవంత్.. నీ దరిద్రపుగొట్టు పాలనకు దక్కిన అసమర్థ ఆస్కార్ అవార్డు ఇది అని కేటీఆర్ విమర్శించారు. ఈ ఫోటోను ఫ్రేమ్ కట్టించుకుంటావో.. మెడలో వేసుకుని ఊరేగుతావో నీ ఇష్టం అని మండిపడ్డారు. అన్నదాతను "అప్పులపాలు" చేసిన చేతకాని పాలకులను చూశాం కానీ.. "చెప్పులపాలు" చేసిన చెత్త రికార్డు మాత్రం నీదే అని రేవంత్‌పై నిప్పులు చెరిగారు. బస్తా యూరియా కోసం.. రైతు బతుకును బజారున పడేశావు.. అందరి కడుపునింపే అన్నదాతను.. పాదరక్షల పాల్జేసిన నీ పాపం ఊరికే పోదు అని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చివరకు కేటీఆర్ జై కిసాన్.. జై తెలంగాణ.. అని నినదించారు.

# కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సాధారణం :కొండా సురేఖ



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సర్వసాధారణమని పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సాధారణ వర్గ విభేదాలను ప్రతిపక్షలు తప్పుడు కోణంలో చూస్తూ.. తప్పడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఏ పార్టీలో అయిన వర్గ విభేదాలు ఉంటాయని, సమయాన్ని బట్టి అవి బయటకు వస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె గురువారం) ఏబీఎన్‌తో మాట్లాడారు. వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ ముంపునకు గురవుతుండడానికి నాలాల ఆక్రమణే కారణమని గుర్తించినట్లు పేర్కొన్నారు. వాటికి సంబంధించి సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరంగల్‌ను ముంపు ప్రాంతాలు లేని నగరంగా మార్చుతామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ ఉద్యమానికి భారీ స్పందన వస్తోందని తెలిపారు. దొంగ ఓట్లతోనే అన్ని రాష్ట్రాల్లో బీజేపీ గెలుస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీకి మొదటి నుంచి తెలంగాణ అంటే ఇష్టం లేదని.. అందుకోసమే రాష్ట్రానికి యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం నివేదికతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమాలు బట్టబయలయ్యాయని మంత్రి సురేఖ విమర్శించారు. నివేదికలో మాజీ సీఎం కేసీఆరే.. ప్రధాన సూత్రధారిగా తేలిందని ఆరోపించారు. నివేదికలో నిజాలు బయటపడ్డ బీఆర్ఎస్ నేతలు ప్రజలకు కళ్ళబుల్లి మాటలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్ర ప్రజలకు విష ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు ఉన్న కేంద్రం నుంచి యూరియా తేలేకపోయారని విమర్శించారు. తెలంగాణలో మోదీ భజన చేయడంలో ఉన్న శ్రద్ధ వారికి రైతుల మీద లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీపై ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు తమ వైపే ఉన్నారని కొండా సురేఖ స్పష్టం చేశారు.

# రెండు జిల్లాలో ఏసీబీ దాడులు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఉద్యోగులు



నిజామాబాద్ / సూర్యపేట : లంచాల పేరిట వేధింపులకు గురిచేయడాన్ని సహించలేక పోతున్న బాధితుల ఫిర్యాదులతో ఏసీబీ అధికారులు దాడులను ముమ్మరం చేస్తున్నారు. ఇటీవల వరుసగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడుతున్న అధికారుల జాబితాలోనే గురువారం రెండు జిల్లాలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గుర్రం వివేకానందా రెడ్డి అతడి ప్రైవేట్ డ్రైవర్ నెల్లి తిరుపతి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వాహనాల రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణతో పాటు భవిష్యత్‌లో ఎలాంటి అనుమతులు కావాలన్న లంచం ఇవ్వాల్సిందేనని ఇద్దరు మొండికేయడంతో చివరకు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ గురువారం ఇద్దరిని పట్టుకుని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు.

# శ్రీశైలంలో కుట్రలు ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు



హైదరాబాద్, ఆగస్టు21: శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వ్యవహారంపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులపై దాడి చేసిన రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారని.. ఈ విషయం చాలా మంచిదేనని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులపైన దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయనే మంచి సందేశాన్ని పవన్ కల్యాణ్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని కాపాడే బాధ్యత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పైన కూడా ఉంటుందని రాజాసింగ్ సూచించారు. శ్రీశైలం జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడానికి యావత్ భారతదేశం నుంచి భక్తులు చాలామంది వస్తారని.. కానీ దురదృష్టం ఏంటంటే గతంలో రాజకీయ పార్టీల నేతలు కొన్ని పాపాలు అక్కడ చేశారని గుర్తుచేశారు. శ్రీశైలం చాలా పెద్ద పవిత్ర స్థలం, కానీ ఈ పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి కుట్రలు చాలాకాలంగా జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి ముస్లింలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని షాకింగ్ కామెంట్స్ చేశారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి క్రైస్తవ కుటుంబాలను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని సంచలన వ్యాఖ్యలు చేశారు రాజాసింగ్. శ్రీశైలం పవిత్ర ప్రాంతంలోని దాదాపు అన్ని దుకాణాలను ముస్లింలు, క్రైస్తవులు ఆక్రమించారని రాజాసింగ్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ఈ విషయం తెలుసా.. లేదా? వారికి తెలిస్తే, మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మన పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి అలాంటి వ్యక్తులు శ్రీశైలం పవిత్ర స్థలాన్ని పాములా ఎందుకు ఆక్రమించారు? వారిని అక్కడి నుంచి ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు పేరుతో తప్పు చేశారని విమర్శించారు. ఈ సమస్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పరిష్కరించాలని అభ్యర్థిస్తున్నానని అన్నారు. దయచేసి ఇక్కడ కూడా అదే తప్పు చేయొద్దని సూచించారు. శ్రీశైలం పవిత్ర స్థలాన్ని ఆక్రమించిన వారందరినీ, ఇతర మతాల వారిని వెంటనే సున్నిపేట ప్రాంతానికి బదిలీ చేయాలని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.

# డ్రోన్‌కు చిక్కిన జూదరులు

**11మంది అరెస్టు.. 9 మంది పరారీ**

**- రూ.2,36,740, 12సెల్‌ఫోన్లు, 4 బైక్‌లు స్వాధీనం**



**ఏర్పేడు(తిరుపతి):** కింద పట్ట పరిచారు. ఒక పక్క పరదా కట్టారు. ఇలా రోడ్డుకు దూరంగా పొలాల్లో పేకాట స్థావరం పెట్టారు. ఎక్కడో పొలాల్లో ఉన్న తమను ఎవరు పట్టుకుంటారులే అని ధీమాగా పేకాట ఆడుతున్న వారు.. ఆకాశం నుంచి నిఘా పెట్టిన డ్రోన్‌కు చిక్కారు. ఏర్పేడు మండలం మేర్లపాక, బండారుపల్లి, ముసలిపేడు, కందాడు, రామలింగాపురం గ్రామాల్లో డ్రోన్ ద్వారా పోలీసు బీట్ పెట్టారు. సైబర్ క్రైం సీఐ, డ్రోన్ కెమెరాల ఇన్‌ఛార్జి వినోద్‌కుమార్ పర్యవేక్షణలో పది మంది పోలీసులు పేకాట స్థావరాలపై డ్రోన్ నిఘా పెట్టారు.బండారుపల్లి, ముసలిపేడు సరిహద్దు పొలాల్లో పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. పేకాట ఆడుతున్న మూడు ప్రాంతాలపై దాడులు నిర్వహించి 11మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో 9మంది పరారయ్యారు. పేకాట స్థావరాల నుంచి రూ.2,36,740 నగదు, 12 సెల్‌ఫోన్లు, నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో తిరుపతికి చెందిన ఇద్దరు, కడపకు చెందిన ఐదుగురు, అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ఇద్దరు, కోడూరుకు చెందిన ఒకరు, కలకడకు చెందిన ఒకరు చొప్పున ఉన్నారు. వీరిని ఏర్పేడు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్‌పై బొత్స సత్యనారాయణ క్లారిటీ



**రాజమండ్రి, ఆగస్టు 21 :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్‌పై ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ క్లారిటీ ఇచ్చారు. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసిపి విధానం అని బొత్స చెప్పుకొచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారని బొత్స ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు అదే విధంగా ఎన్.డి.ఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తామని చెప్పారు. తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదన్న బొత్స.. అలాగైతే ఎన్.డీ.ఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి దక్షిణాదికి చెందిన వారు కదా అని బొత్స ఎదురు ప్రశ్నించారు.

# టీటీడీపై కావాలనే బురద చల్లుతున్నారు



**అనంతపురం:** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆరోపించారు. ప్రతి నిత్యం దేవస్థానంపై బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేసేలా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. టీటీడీ ప్రతిష్ఠను పెంచేలా చైర్మన్ పని చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఆయన ఇవాళ(గురువారం) మీడియాతో మాట్లాడారు..వైసీపీ నేతలు టీటీడీపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ.. కాలం గడుపుతున్నారని ఎంఎస్ రాజు ఆరోపించారు. టీటీడీపై ఆరోపణలు చేస్తూ.. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. తిరుపతిలో జిరాక్స్ సెంటర్ పెట్టుకున్న నీకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒక్క రూపాయి కూడా టీటీడీ డబ్బు ఎవరు వాడుకోలేదని స్పష్టం చేశారు. టీటీడీపైన, చైర్మన్ పైన అనవసరంగా బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిక్లరేషన్ ఇవ్వమంటే జగన్ రెడ్డి నానా యాగీ చేస్తున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజు జెండా ఎగరవేయని వ్యక్తి జగన్ రెడ్డి అని విమర్శించారు. టీటీడీ మీద మీరు చేసే ఆరోపణలను నమ్మే స్థితిలో జనాలు లేరని ధీమా వ్యక్తం చేశారు. సామాన్య భక్తులను అనేక సేవల్లో భాగస్వామ్యం చేసేలా టీటీడీ పనిచేస్తుందని ఎంఎస్ రాజు స్పష్టం చేశారు.

# ఏపీ వైసీపీ కీలక నిర్ణయం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఆ కూటమికే మద్దతు



**అమరావతి :** ఉప రాష్ట్రపతి ఎన్నికపై వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే ప్రతిపాదించిన అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తమ మద్దతు ఉంటుందని వైసీపీకి చెందిన కీలక నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ప్రకటించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వైసీపీ ఏర్పడిందని అన్నారు. గతంలో ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ ఎన్డీయేకు మద్దతు ఇచ్చామని గుర్తు చేశారు. అదేవిధంగా పార్లమెంట్‌లో పలు బిల్లుల ఆమోదానికి మద్దతు ఇచ్చినట్లు గుర్తు చేశారు. నంబర్ గేమ్ ఉండొద్దనే ఉద్దేశంతో ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. అప్పట్లో ప్రణబ్ ముఖర్జీకి మద్దతిచ్చామని తెలిపారు. ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్మకు మద్దతిచ్చామని అన్నారు.రైతు చట్టాలకు, 2019లో ఆర్టికల్ 370 రద్దుకు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ చట్ట ప్రతిపాదనకు వైసీపీ మద్దతు ఇచ్చామని తెలిపారు. 2013లో అవిశ్వాస సమయంలోనూ మోదీ ప్రభుత్వానికి మద్దతు తెలిపామని బొత్స వెల్లడించారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ పేరు ఖరారు చేసిన అనంతరం బీజేపీకి చెందిన నాయకులు వైసీపీ నాయకులను సంప్రదించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కోరిన మీదట వైసీపీ సానుకూలంగా స్పందించి ఎన్డీయేకు మద్దతును ప్రకటించింది.

# గిరిజనాభివృద్దే మోడీ ధ్యేయం




**పాడేరు/విశాఖపట్నం:** గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధ్యేయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సారథ్యం యాత్రలో భాగంగా పాడేరు జిల్లాలో మాధవ్ పర్యటన కొనసాగుతుంది. ఈసందర్భంగా పాడేరులో నిర్వహించిన ఛాయ్ పే చర్చలో అనేక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. స్థానికుల ద్వారా గిరిజన ప్రాంతాల సమస్యలు మాధవ్ అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. దేశంలో పేదరికం నిర్మూలనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీఅనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. గిరిజన ఉత్పత్తులు స్థానికంగా ప్రాసెసింగ్ యూనిట్ లు ఉంటే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని మాధవ్ అభిప్రాయపడ్డారు.బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో ఘాట్ రోడ్డు నిర్మాణంలో వేతనాలు పెంచాలని మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో ఉద్యమం జరిగి స్వాతంత్ర్య పోరాటంగా మారిన అంశం మాధవ్ ప్రస్తావించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను రక్షించుకోవాలన్నారు. రాజమహేంద్రవరం నుండి పాడేరు, చింతూరు, అరకు మీదుగా విజయనగరం జాతీయ రహదారికి అనుసంధానంగా మాడుగుల, నర్సీపట్నం ఘాట్ రోడ్డు నిర్మాణం ద్వారా రవాణా సదుపాయాలు మెరుగు పడతాయన్నారు.

# ఎమ్మెల్యేలు ఇలా చేస్తే ఎలా సీఎం చంద్రబాబు ఫైర్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన (గురువారం) ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహరిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు. వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సూచించారు సీఎం చంద్రబాబు.ఏడుగురు ఎమ్మెల్యేల తీరుపై ఫైర్..ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి నారా లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రులు నారా లోకేష్ వద్దా ప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు.పులివెందుల కూడా మనం గెలిచిన విషయం కూడా ప్రజల్లోకి వెళ్లిందని చెప్పుకొచ్చారు. కానీ ఈ సమయంలో ఎమ్మెల్యేలు ఇలా చేస్తే అది ఎక్కువగా జనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు అందరిని కట్టడి చేయాలని లోకేష్ చెప్పారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని సీఎం చెప్పారని అన్నారు. లేడీ డాన్ గురించి ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరోల్ ఇచ్చే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనితకి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు పెరోల్ కోసం సిఫార్సు చేసిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సునీల్ పేరును లోకేష్ ప్రస్తావించారు. అందుకనే ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రులు, కొంత మంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అవుతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కమిటీ లు, ఇతర కమిటీల నియామకంపై ఈ భేటీ లో చర్చిస్తారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ఏపీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం



**అమరావతి, ఆగస్టు 21:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కుంభకోణంలో కీలక నిందితుడు, ఏ1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆస్తులు జప్తునకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. రూ. 13 కోట్లతో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆస్తులు కొనుగోలు చేసినట్లు సెట్ అధికారులు గుర్తించారు. ఈ ఆస్తుల్లో కొన్ని ఆయన బంధువుల పేర్లపై కూడా ఉన్నట్లు వారు కొనుగోన్నారు. ఈ ఆస్తులను జప్తు చేసేందుకు కొత్త రూల్ మేరకు హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.నేటి వరకు ఆస్తుల జప్తు ఎంతంటే..ఈ మద్యం కుంభకోణంలో నేటి వరకు రూ. 120 కోట్లు మేర ఆస్తులు జప్తు చేసినట్లు అయింది. అందులో 90 శాతం నగదు.. ఈ కుంభకోణం కేసులో ఏ1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డివే కావడం గమనార్హం. అయితే ఈ రోజు జారీ చేసిన జీవోతో కలుపుకుని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఆస్తులు ఎక్కువగా ఉన్నాయని సిట్ అధికారులు చెబుతున్నారు. ఇక మొదటి చార్జిషీట్‌లోనే రూ. 30 కోట్లు ఆస్తులను సిట్ సీజ్ చేసింది. ఆ తర్వాత రెండో చార్జిషీట్‌కు ముందు హైదరాబాద్ శంషాబాద్ సమీపంలోని ఒక ఫామ్ హౌస్‌లో రూ.11 కోట్లు నగదును సిట్ అధికారుల స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ కుంభకోణంలోని నిందితులకు చెందిన వివిధ అకౌంట్లలో సుమారు రూ. 15 కోట్లు స్వాధీన పరుచుకున్నారు. ఇక రాజ్ కసిరెడ్డికి చెందిన వివిధ కంపెనీలు, బినామీ కంపెనీలలో ఉన్న బినామి ఆస్తులను అత్యధికంగా స్వాధీనం చేసుకున్నట్టు సిట్ అధికారులు వెల్లడించారు. ఈ మొత్తం వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తాను అధికారంలోకి వస్తే.. దీనిపై దర్యాప్తు చేయిస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ హామీ ఇచ్చింది. ఇక 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమిలోని పార్టీలో ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది.అనంతరం ఈ మద్యం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అదీకాక ఈ మద్యం కుంభకోణం వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అంటూ మాజీ ఎంపీ, వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి మీడియా ఎదుట బాంబు పేల్చారు. అలాంటి వేళ.. విచారించారు.ఈ విచారణలో దాదాపు రూ 3200 కోట్ల మద్యం కుంభకోణం జరిగినట్లు తేల్చారు. వీరి బెయిల్ కోసం పెట్టుకున్న పిటిషన్లను సైతం కోర్టు కొట్టివేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మద్యం కుంభకోణం ద్వారా ఈ కేసులో కీలక నిందితుడు ఏ1 రాజ్ కసిరెడ్డి భారీగా నగదు కూడబెట్టినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో రూ. 13 కోట్లతో తన పేరు, తన బంధువుల పేరుతో రాజ్ కసిరెడ్డి ఆస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీంతో ఆతడి ఆస్తులను జప్తునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# రైతు కూలీగా మారిన కలెక్టర్



**పల్నాడు జిల్లా:** వర్షాలు పడుతున్నాయి ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నా యి.. రిజర్వాయర్లు, చెరువులు అన్ని నిండు కుండలా మాం ˊడంతో.. కావాల్సినంత నీరు కాలువల్లో పారుతోంది. దీంతో అన్న దాతలు వ్యవసాయ పనుల్లో మునిగిపోయారు. పల్నాడు జిల్లాలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కింద వరి అధికంగా సాగవుతుంది. ఒకవైపు వర్షాలు పడటం మరొకవైపు ప్రాజెక్ట్ ల్లో నీరు ఉండటం తో రైతులు ఉత్సాహంగా వరి సాగు చేస్తున్నారు. పెద్ద ఎత్తున వరి నాట్లు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ రోజు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు దాచేపల్లి వెళ్తున్నారు. అద్దంకి నార్కెట్ పల్లి హైవే పక్క నున్న పొల్లాల్లో రైతులు ఉత్సాహంగా నాట్లు వేయడం కలెక్టర్ అరుణ్ బాబు కంట పడింది. వెంటనే ఆయన పొలాల పక్కనే కారు ఆపించారు. కారు దిగి నేరుగా రైతుల వద్దకు వెళ్లారు. వరి నాట్లు వేస్తున్న రైతు కూలీలు, రైతులతో మాటామ ంతి కలిపారు. ఇంకేముంది రైతులతో కలిసి ఆయన కూడా పొలంలోకి దిగారు. ఏకంగా వరి నాటు వేశారు.కలెక్టర్ ను చూసిన ఆనందంలో మహిళా కూలీలు ఆయనతో మాట్లాడే ందుకు ముందుకొచ్చారు. ఇదే అదునుగా భావించిన కలెక్టర్ ఏం పంటలు సాగు చేస్తున్నారు. ఎంత దిగుబడి వస్తుందో వారినే అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది పొగాకు అధికంగా సాగు చేయడంతో ధర లేక రైతులు నష్టపోయిన విషయాన్ని ఆయనే ప్రస్తావించారు. ఈ ఏడాది పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఆతర్వాత పంట మార్పిడి విధానం అవలంభించాల న్నారు. వరితో పాటు మినుము లాంటి పంటలు వేస్తే లాభసాటిగా ఉంటుందన్నారు. అరుణ్ బాబు ప్రశ్నలకు సమాధానం చెప్పడమే కాకుండా ఆయనిచ్చిన సూచనలు, సలహాలను రైతులు, రైతు కూలీలు శ్రద్ధగా విన్నారు.వీడియో చూడండి..ఈ ఏడాది ప్రాజెక్ట్ ల్లో పుష్కలంగా నీరుందని వాతావరణం కూడా అనుకూలంగా ఉందని.. రైతులంతా ఉత్సాహంగా సాగు చేయాలని కలెక్టర్ రైతులకు చెప్పారు. గ్రౌండ్ వాటర్ స్థాయి కూడా పెరిగిందన్నారు. హార్టికల్చర్ పంటలు కూడా సాగు చేయాలన్నారు. ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విషయంలో అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్క రైతు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.కలెక్టర్రే ఏకంగా పొలంలోకి దిగడంతో ఆయనతో పాటు.. చాలామంది వరి పొలంలోకి దిగి నాట్లు వేశారు. తమతో జిల్లా ఉన్నతాధికారి కలిసి పొలంలో నాట్లు వేయడంతో మహిళా కూలీలు హర్షం వ్యక్తం చేశారు.

# ఈ నెల 25 జగన్ రాజమండ్రి పర్యటన వాయిదా



**రాజమండ్రి :** ఈ నెల 25న రాజమండ్రిలో జరగాల్సిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పర్యటన వాయిదా పడింది. వినాయక చవితి తర్వాత జగన్ పర్యటన ఉండొచ్చని ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ చెప్పారు. రాజమండ్రిలో ఇవాళ బొత్స మీడియాతో మాట్లాడారు. పనిలోపనిగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై బొత్స ఫైర్ అయ్యారు. 'రామనామ స్మరణలా ప్రతి విషయానికి వైసీపీ, జగన్మోహన్ రెడ్డి అంటున్నారు.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎందుకు అడ్డుకోవడం లేదు.. 16 సార్లు ఢిల్లీ వెళ్లి సీఎం చంద్రబాబు ఏం సాధించారు? విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు వైసీపీ పోరాటం చేయబోతుంది.' అని బొత్స చెప్పారు.30వ తేదీన వైజాగ్ జనసేన సమావేశంలో స్టీల్ ప్లాంట్ పై పవన్ కళ్యాణ్ ప్రకటన చేయాలని బొత్స డిమాండ్ చేశారు. 'కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఢిల్లీలో కూర్చుని ఏం చేస్తున్నాడు? ప్రధాని యోగ డే వల్ల విశాఖకు ఏమీ ఉపయోగం జరగలేదు. పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ ఏమయ్యింది? రేషన్ బియ్యం మాఫియా గత ఐదు సంవత్సరాలలో అరకొరగా జరిగితే ఇప్పుడు పదిరెట్లు పెరిగింది. వైజాగ్ లో ఈ మధ్య కాలంలో మూడు సార్లు డ్రగ్స్ పట్టుబడ్డాయి.' అని బొత్స అన్నారు.సీఎం చంద్రబాబు సింగపూర్ లో పెట్టుబడులు సాధన కోసం కాదు.. పెట్టుబడులు పెట్టుకోడానికి వెళ్లారంటూ బొత్స ఆరోపించారు. పీ4 విధానంలో చంద్రబాబు వైఖరి ట్రంప్ తరహాలో ఉందని బొత్స అన్నారు. ఏపీకి మూడు రాజధానులు సున్నితమైన అంశం అని, మా పార్టీలో మూడు రాజధానులపై చర్చించుకుని నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. పర్యవేక్షణ లేకపోవడం, ప్రజల పట్ల బాధ్యతారాహిత్యం కారణంగా కూటమి ప్రభుత్వం 16 నెలలుగా వైఫల్యం చెందిందని బొత్స చెప్పుకొచ్చారు.

# టీడీపీ ఎమ్మెల్యేకు బెదిరింపులు



**నెల్లూరు, ఆగస్టు 21:** టీడీపీ నేత, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి బెదిరింపులు వచ్చాయి. తనకు రూ. 2 కోట్లు ఇవ్వాలని.. లేకుంటే చంపేస్తామంటూ ఆమెకు బెదిరింపులు అందాయి. నెల్లూరులోని వేమిరెడ్డి నివాసం వద్ద.. భద్రతా సిబ్బందికి దుండగుడు ఒక లేఖ ఇచ్చి వెళ్లిపోయాడు. దీంతో ఆ లేఖను వేమిరెడ్డి కార్యాలయ సిబ్బంది తెరిచి చూశారు. అందులో ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు దిగడంతో.. ఈ విషయాన్ని ఆమెకు తెలియజేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసం వద్ద భద్రతా సిబ్బందిని పోలీసులు విచారిస్తున్నారు. అలాగే ఎమ్మెల్యే ఇంటి వద్ద, ఆ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. బ్లాక్ మెయిలర్ ఎక్కడి నుంచి ఎమ్మెల్యే నివాసానికి వచ్చాడు.. ఈ లేఖ అందజేసిన అనంతరం అతడు ఎటు వైపు వెళ్లాడు అనే అంశాలను సీసీ కెమెరాల ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.అయితే ఈ విచారణను పోలీసులు గోప్యంగా చేస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ స్పందించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి బెదిరింపు లేఖ వచ్చిన విషయం వాస్తవమని స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడించారు.ఇక ఆగస్టు 17వ తేదీన ఈ బెదిరింపు లేఖను ఎమ్మెల్యే భద్రతా సిబ్బందికి దుండగుడు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ లేఖ ఇచ్చిన వ్యక్తి ముఖానికి మాస్క్ పెట్టుకొని నెల్లూరులోని స్థానిక ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసం వద్దకు వచ్చాడు. అక్కడి భద్రతా సిబ్బందికి ఒక లేఖ ఇచ్చి.. అక్కడి నుంచి వెంటనే వెళ్లిపోయాడు. మరోవైపు ఈ వ్యవహారంలో అల్లూరు మండలం ఇసుకపాలెంకు చెందిన వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నట్లు తెలుస్తోంది.అతడిని అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. మరోవైపు వేమిరెడ్డి నివాసం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న మరోక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని ప్రశ్నించగా.. పొంతన లేని సమాధానం చెబుతున్నాడు. దీంతో అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి.. విచారిస్తున్నారు. అతడి వద్ద నుంచి నాలుగు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి బెదిరింపులు రావడం.. స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ఉప్పొంగుతున్న తుంగభద్ర. 26 క్రస్ట్‌గేట్ల నుంచి 1.28 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు

**- నీటమునిగిన హంపి, ఆనెగొంది చారిత్రక చట్టడాలు**
**- జలమయమైన లోతట్టు ప్రాంతాలు**

**బళ్లారి(బెంగళూరు):** తుంగభద్ర ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో జలాశయంలోకి భారీగా వరద నీరు చేరుతోంది. నదీ తీర ప్రాంతాలు, పంటపొలాలు జలమయం అవుతున్నాయి. నీటి ప్రవాహం రోజు రోజుకూ పెరుగుతున్న కారణంగా గత కొన్ని రోజులుగా తీరప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ బళ్ళారి, కొప్పళ జిల్లాల జిల్లాధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. దీంతో తుంగభద్ర నది ప్రవహించి విజయనగర జిల్లా పరిధిలోని చారిత్రక ప్రసిద్ధి గాంచిన హంపి, కొప్పళ జిల్లా పరిధిలోని ఆనెగొంది,సణాపురం ప్రాంతాల్లో తుంగభద్ర నది ప్రమాద సూచిక స్థాయిలో పొంగి ప్రవహిస్తోంది. మూడు నాలుగు రోజులుగా బళ్ళారి–కొప్పళ జిల్లాల వారధిగా ఉన్నకంప్లి వంతెన వరద ప్రవాహంలో మునిగి పోగా ఆ మార్గం గుండా వాహనాల రాకపోకలు నిలిపివేశారు. పర్యాయ మార్గాల ద్వారా వెళ్ళడంతో ప్రయాణ భారం ఎక్కువ అవుతోంది. హంపిలో కృష్ణదేవరాయల సమాధితో పాటు , పురందర దాసుల మంటపాలు మునిగిపోయాయి. గంగావతి తాలూకా పరిధిలోని సణాపుర గ్రామం వద్ద కొండప్రాంతాల్లో నడుమ వరద నీరు ప్రవాహం ప్రమాదం దాటి ప్రవహిస్తోంది.



సుందరమైన దృశ్యాన్ని తిలకించడానికి చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు కొండరాళ్ళపై కూర్చొని తుంగభద్ర పరవళ్ళు చూస్తూ నయనానందం పొందుతున్నారు. ఆనెగొంది గ్రామంలో చింతామణి వద్ద చారిత్రక మంటపాలు నీటి మునిగాయి. నీటి ఉధృతి కారణంగా హంపి విరుపాక్షేశ్వర దేవస్థానం సమీపంలో స్నాన మంటపం దాదాపు మునిగి పోగా భక్తులు నదివద్దకు వెళ్ళాళంటేనే భయడపతున్నారు. హంపి చక్రతీర్థ వరద నీటితో పొంగి ప్రవహిస్తుండడం విశేషంతుంగభద్ర రోజురోజుకు ఉగ్రరూపం దాలుస్తోంది. క్షణ క్షణానికి వేలాది క్యూసెక్కుల వరద నీరు చేరుతుండడంతో డ్యామ్ జలకళతో తొణికిసలాడుతోంది. గత ఏడాది కంటే ఈ ఏడాది జలాశయం పైభాగంలో జోరు వానలు కురుస్తుండడంతో భారీగా నీరు చేరుతోంది. టీబీ డ్యామ్‌కు ప్రధాన జలవనరులైన తుంగ, భద్ర జలాశయాలు పూర్తి స్థాయిలో నిండడంతో రెండు జలాశాయల గేట్లు ఎత్తి లక్షలాది క్యూసెక్కుల నీటి దిగువకు వదులుతున్నారు. గత ఏడాది జలాశయం 19వ క్రస్ట్‌గేటు కొట్టుకొని పోయిన నేపథ్యంలో నిపుణుల నివేకదికల ప్రకారం ఈ ఏడాది జలాశయంలో 80 టీఎంసీ నీటిని మాత్రమే నిల్వ ఉంచుతున్నారు.బోర్డు అధికారులు జలాశయానికి చేరుకుంటున్న వరద నీటిని క్రస్ట్‌గేట్ల గుండా దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం జలాశయంలో నీటి నిల్వ 1624.44 అడుగులకు చేరుకుంది. జలాశయానికి 1.28లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని, జలాశయంలో 74.68టీఎంసీల నీరు నిల్వ ఉందని బోర్డు అధికారులు తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1625.13 అడుగులకు నీరు చేరుకోగా, 31.033 క్యూసెక్కులు మాత్రమే ఇన్‌ఫ్లో ఉండగా, 76.91టీఎంసీల నీరు మాత్రమే ఉండేదన్నారు. ప్రస్తుతం జలాశయానికి అధికంగా వరద నీరు వచ్చి చేరుతున్న నేపథ్యంలో దిగువకు ప్రస్తుతం విడుదల చేస్తున్న వరద నీటి ప్రమాణం పెంచే అవకాశం ఉందని బోర్డు అధికారులు ప్రకటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి రష్యా కంపెనీలకు జైశంకర్ ఆహ్వానం

**ఢిల్లీ:** : భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు.భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.



# ఈ బిల్లు మీకే కాదు అన్ని పార్టీలకు వర్తిస్తుది : కిషన్ రెడ్డి

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం కీలక రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రులు సహా పదవిలో ఉన్న ఏ రాజకీయ పార్టీ నేత అయిన సరే.. తీవ్రమైన నేరాల్లో అరెస్ట్ అయి 30 రోజులు జైల్లో ఉంటే పదవి కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బుధవారం లోక్‌సభలో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. ఈ బిల్లుల ప్రకారం, ఐదేళ్లకుపైగా శిక్షకు దారి తీసే నేరాలపై అరెస్టై వరుసగా 30 రోజులు జైలులో ఉంటే.. 31వ రోజున ఆయా పదవి నుంచి ఎవరైనా స్వయంగా తప్పుకోవాల్సిందే. రాజీనామా చేయకపోయినప్పటికీ అటువంటి నాయకులు పదవీచ్యుతులవుతారు. ఈ బిల్లుపై కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఇండియా తీవ్ర నిరసన వ్యక్తం చేయడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్‌కోసం కాదు.. అందరికీ వర్తిస్తుంది..ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, 'రాజకీయాలతో సంబంధం లేని బిల్లు ఇది. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు ఎందుకు భయపడుతోంది. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉంది. కోర్టు తీర్పు తర్వాతే అమిత్ షా ఎన్నికల్లో పోటీ చేశారు. అద్వానీ పై ఆరోపణలు వస్తే రాజీనామా చేసి తర్వాత ఎన్నికల్లో పోటీ చేశారు. నైతిక విలువలు కట్టుబడి నాడు అమిత్ షా రాజీనామా చేశారు. ఆరోపణలు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా పదవి నుంచి తొలగి పోవాలి. అరవింద్ కేజ్రీవాల్ జైల్లో రివ్యూమీటింగ్ పెట్టాడు. ఆరు నెలలు జైలు నుంచే సీఎంగా పరిపాలన చేసి



వ్యవస్థల పరువు తీశాడు. జైలు కు వెళ్లి కూడా తమిళ నాడు మంత్రి సెంథిల్ బాలాజీ పదవిలో కొనసాగాడు. ఈ బిల్లుపై చర్చ జరపాలని జేపీసీకి పంపాం. దీనిపై మేధావులు,విద్యావంతులు ప్రజలు చర్చించాలి. నైతిక విలువల రాజకీయాల కోసమే ఈ బిల్లు తీసుకువచ్చాం' అని స్పష్టం చేశారు.గురివింద రాజకీయాలు చేసేవారే వ్యతిరేకిస్తున్నారు..లోక్ సభలో ఈ బిల్లు విషయంలో కాంగ్రెస్ కూటమి తీరు దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. గురివింద రాజకీయాలు చేసే పార్టీలే ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నాయి. నిజాయితీ పాలన చేస్తే ఎవరూ జైలుకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. అవినీతి అధికారులకు ఏవిధమైన శిక్ష ఉంటుందో అవినీతి రాజకీయ నాయకులకు శిక్ష తప్పదు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నా రు. ఎప్పుడూ ఎన్నికలు జరిగినా మూడు రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ ఓటమి ఖాయం. ఎన్నికలు వస్తే మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ భయంకరంగా ఓడిపోతుందని ఆయన జోస్యం చెప్పారు. అలాగే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కేటీఆర్ మద్దతు ఎవరు అడిగారని ఈ సందర్భంగా అన్నారు.ఆర్టికల్ 75 (ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల నియామకం), ఆర్టికల్ 164 (సీఎంలు, రాష్ట్ర మంత్రుల నియామకం)లతో అనుసంధానిస్తూ 130వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రతిపాదించారు. అంతేకాదు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జమ్మూ కశ్మీర్‌కు కూడా ఈ నియమాలు వర్తించేలా యూనియన్ టెరిటరీస్ (సవరణ) బిల్లు %-% 2025, జమ్మూ అండ్ కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ (సవరణ) బిల్లు %-% 2025లను కూడా ప్రవేశపెట్టారు.యూరియాపై క్లారిటీ..ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం నుంచి రావాల్సిన యూరియాపైనా కేంద్రమంత్రి స్పందించారు. తెలంగాణ మంత్రులు ప్రతిరోజూ యూరియా లేదు అంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. యూరియాను కొందరు నిల్వ చేసుకుంటున్నారు. పెద్దఎత్తున్న యూరియాను ఇతర వాటికి తరలిస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా.. అడగకపోయినా.. యూరియా ఇస్తాము. పెద్దరైతులు యూరియాను నిల్వచేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. కేంద్ర ప్రభుత్వం దాదాపు 2300 సబ్సిడీతో రైతులకు యూరియా ఇస్తోంది. క్రిపోకో నుంచి 17,500 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తుంది. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు రాబోతుంది. చైనా,ఉక్రెయిన్ నుంచి రావాల్సింది కొంత ఆలస్యం అయింది. తమిళనాడు పోర్ట్ నుంచి 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు రానున్నదని స్పష్టం చేశారు.

# పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు అన్ని రకాల మనీ గేమ్స్‌పై నిషేధం

**న్యూఢిల్లీ:** ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 .. పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు.విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు.డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువడబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.



# ఢిల్లీ సీఎం దాడిపై రాజేశ్ సకారియా వింత సమాధానం

**ఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుపా పై జరిగిన దాడి దేశంలో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ దాడికి అసలు కారణం వీధి కుక్కల సమస్య అని తెలుస్తోంది. ముఖ్యంగా జంతు ప్రేమికుడు అయిన నిందితుడు.. ఇటీవలే సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు విషయంలో సాయం కోరేందుకు ముఖ్యమంత్రిని కలిశాడు. అయితే ఈ విషయంపై ఆమె స్పందించకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురై.. ముఖ్యమంత్రిపై దాడికి పాల్పడ్డాడు. పోలీసుల విచారణలోనే ఈ విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.నిందితుడి వింత వాదనఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పై జరిగిన దాడి కేసులో నిందితుడు చెబుతున్న మాటలు పోలీసులనే ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. వీధికుక్కల కోసం తాను సీఎంపై దాడి చేశానని, అలా చేయమని తనకు శివుడే చెప్పాడని నిందితుడు రాజేశ్ సకారియా వెల్లడించాడు. తాను శివుని భక్తుడినని, వీధికుక్కల సమస్యపై ఢిల్లీ వెళ్లి సీఎం సహాయం కోరమని సాక్షాత్తూ శివుడే తనకు చెప్పాడని పేర్కొన్నాడు.సుప్రీం తీర్పుతో రైలెక్కి ఢిల్లీకి.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో 8 వారాల్లో వీధికుక్కలను తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన జంతు ప్రేమికుడైన రాజేశ్ సకారియాకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. దీంతో అతడు టికెట్ లేకుండానే రైలెక్కి గుజరాత్ నుంచి హుటాహుటిన ఢిల్లీ కి చేరుకున్నాడు. నిన్న షాలిమార్ బాగ్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి, వీధికుక్కలను తరలించవద్దని కోరుతూ ఆమెకు ఒక వినతిపత్రం సమర్పించాడు. ఆమె నుంచి సరైన స్పందన రాకపోవడంతో ఆగ్రహానికి గురైన సకారియా, ముఖ్యమంత్రితో వాగ్వాదానికి దిగాడు. ఆవేశంలో ఆమె చెంపపై కొట్టి, దుర్భాషలాడాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు.



# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు విచారణ వాయిదా వేసిన హైకోర్టు

**ఢిల్లీ:** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. కేసీఆర్ తరఫున సుప్రీంకోర్టు లాయర్ ఆర్యా మ సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని, నోటీసులు సరైన విధానంలో ఇవ్వ లేదని తెలిపారు. నివేదికను కేసీఆర్, హరీశ్‌రావుకు అంది ంచలేదని, కమిషన్ నివేదికపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజ ంటేషన్ ఇచ్చిందన్న సుందరం పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని, సీఎం విలేకరుల సమా వేశంలో కమిషన్ నివేదిక వివరాలు వెల్లడించారని.. వెబ్‌సె ట్‌లోనూ అప్‌లోడ్ చేశారని.. కేసీఆర్‌కు మాత్రం నివేదిక కాపీలు ఇవ్వలేదని, నివేదిక కాపీలు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన లేదన్నారు.కమిషన్ నివేదికపై ప్రభుత్వం కమిటీ ఏర్పా టు చేసిందని.. కమిషన్ నివేదిక ఆధారంగా కమిటీ 60 పేజీల నివేదికను రూపొందించినట్లుగా న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అయితే, అసెంబ్లీలో చర్చించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అడ్వకేట్ జనరల్ పేర్కొన్నారు.



ఇద్దరు పిటిషనర్లు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ పేర్కొనగా.. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయటపెట్టారని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి విలేకరికి 60 పేజీల నివేదికను ఇచ్చారని కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం సీజే ధర్మాసనానికి తెలిపారు. కోర్టుకు సమర్పించిన నివేదిక కాపీలు సరిగా కనబడడం లేదని సీజే తెలిపారు. స్పష్టంగా కనపడేలా ఉన్న కాపీలు సమర్పిస్తే తర్వాత విచారిస్తామన్నారు. అయితే, ప్రాధాన్యం దృష్ట్యా విచారణ ఇవాళే కొనసాగించాలని కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం హైకోర్టు సీజేకి విజ్ఞప్తి చేశారు. అయితే, ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ పేర్కొన్నారు.నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60 పేజీలు రూపొందించారని, 60 పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందన్నారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని, అసెంబ్లీలో చర్చించే వరకు పిటిషన్‌ను విచారణ చేపట్టొద్దన్న ఏజీ.. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. అయితే, సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటిషనర్లు తప్పుపట్టడం చెల్లదన్న ఏజీ.. కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా? అని హైకోర్టు ప్రశ్నించింది. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని ప్రశ్నించిన ధర్మాసనం ప్రశ్నించింది. అయితే, కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా?.. అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చ తర్వాత చర్యలు తీసుకుంటారా? అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ నిర్ణయం చెప్పేందుకు సమయం కావాలని హైకోర్టును ఏజీ కోరారు. దాంతో కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది.

# ఇండియాతో వాణిజ్యం కీలకమైంది: నిక్కీ హేలీ



**న్యూయార్క్ :** భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీపేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ హేలీ వ్యాఖ్యలకు ప్రాధానత్య సంతరించుకున్నది.విదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు. చైనాను అధిగమించే ఉద్దేశంలో.. భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు. రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు.ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు. చైనాతో వాణిజ్య బంధాన్నితెంపుకున్న సమయంలో.. అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

# మన రాకెట్‌లో మన వ్యోమగామి త్వరలో అంతరిక్షంలోకి వెళ్తాడు: శుభాంశు శుక్లా

**న్యూఢిల్లీ:** ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా ఇండియాలో టూర్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన వచ్చిన ఆయన.. ఇవాళ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మనదేశ వ్యోమనౌకలో, మన దేశ రాకెట్ ద్వారా.. మన దేశ వ్యోమగామి.. అంతరిక్షంలోకి వెళ్ల నున్నట్లు శుక్లా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష కేంద్ర అను భవం వెలకట్టలేనిదని, అక్కడ ఎంతో నేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపిస్తున్న దన్నారు. 1984లో ఆస్ట్రోనాట్ రాకేశ్ శర్మ చెప్పినట్లు సారే జహాసే అచ్చా అన్న రీతిలోనే ఇండియా ఇప్పటికీ ఉన్నట్లు శుక్లా తెలిపారు.ఆక్సియం–4 మిషన్‌కు చెందిన ఫాల్కన్9 రాకెట్‌లో ప్రయాణించినట్లు శుభాంశు శుక్లా చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడించారు.



అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి అని తెలిపారు. ఈ మిషన్‌లో తాను మిషన్ పైలట్‌గా చేసినట్లు చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో మొత్తం నాలుగు సీట్లు ఉంటాయన్నారు. మిషన్‌కు పైలట్ కావడం వల్ల.. కమాండర్‌తో పని చేయాల్సి ఉంటుందని, ఆ తర్వాత క్రూ డ్రాగన్ సిస్టమ్స్‌తో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుందన్నారు. భారతీయ పరిశోధకులు అభివృద్ధి చేసిన ప్రయోగాలను అక్కడ పర్ఫార్మ్ చేయాల్సి వచ్చిం దన్నారు. స్టెమ్ డెమోలు, ఫోటోలు తీయడం, వీడియోలు తీయ డం కూడా చేసినట్లు తెలిపారు.శిక్షణ పొందిన దాని కన్నా ఎక్కువగా మానవ అంతరిక్ష మిషన్‌ను హ్యాండిల్ చేయాల్సి వస్తుందన్నారు. ఆ మిషన్‌లో భాగం కావడం వల్ల వచ్చే జ్ఞానం వెలకట్టలేనిదన్నారు. గత కొంత కాలం సేకరిస్తున్న సమాచారం ..తొందరలోనే మన క్యాప్సూల్ నుంచి మన రాకెట్ ద్వారా మన దేశ వ్యోమగామి అంతరిక్షం వెళ్తారన్నారు. గ్రౌండ్‌లో పనిచేసిన అనుభం చాలా భిన్నంగా ఉంటుందన్నారు. అంతరిక్ష ప్రయాణ సమయంలో మానవ శరీరం చాలా మార్పులకు లోనవు తుందన్నారు. 20 రోజుల పాటు అంతరిక్షంలో ఉంటే, అప్పుడు శరీరాన్ని గురుత్వాకర్షణలో విషయాన్ని మరిచిపోతుందన్నారు.

# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల




విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

# యూరియాపై ఎందుకీ దోబూచులాట

## వ్యవసాయ విధానంపై స్పష్టత ఏదీ

## సేంద్రియ వ్యవసాయం చర్యలేవీ

**హైదరాబాద్,ఆగస్ట్21:** యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతుంటే ప్రభుత్వం బాధ్యతాయుత ప్రకటన చేయడం లేదు. లేఖలు రాసినా స్పందించడం లేదు. ఇదేదో తమకు సంబంధించిన వ్యవహారం కాదన్న విధంగా మౌనంగా ఉన్నారు. తెలంగాణలో ఇటీవలి వరకు బిజెపి నేతలు ఎదురుదాడి చేశారు. తగినంతగా యూరియా సరఫరా చేసినా బ్లాక్ మార్కెట్‌కు తరలించారని విమర్శలు చేశారు. ఇంతగా బాధ్యతా రహితంగా ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసం. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదే. ఎరువులను కొందరు కాంగ్రె స్ నాయకులు బ్లాక్ మారెట్‌లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి. 70 లక్షల మంది తెలంగాణ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే బీజేపీలు నేతలు మాట్లాడక పోవడం దారుణం. ఎరువుల కొరతపై కేం÷–రం స్పష్టత ఇవ్వాలి. రెండు నెలలుగా తెలంగాణలోని ఏ పల్లె చూసినా రైతుల దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. ఎరువుల కోసం చాంతాడంత లైన్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం దుకాణాల ముందు మహిళా రైతులు రాత్రంతా పడిగాపులు పడే పరిస్థితికి వచ్చింది. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. కేవలం యూరియా కొరతతోనే అన్నదాతలు పడిగాపులు పడుతుంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యమో తెలియాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం



భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకే సరిపోతుంది. ప్రతి ఎకరాకు కౌలు 10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు భూమి యజమానులకు చెల్లించవలసి వస్తుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం మంచిగా అయినప్పటికీ ధరలు రాక నష్టపోతు న్నారు. వర్షాలు లేని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభి స్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేక పోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి

# నిగ్రహం కోల్పోతున్న నేతలు

## విమర్శల్లో బజారు భాష తగదు

రాజకీయాల్లో విమర్శలు సహజమే. కానీ దానికోసం ఉపయోగిస్తున్న భాషే జుగుప్స కలిగిస్తోంది. నేతలు హుందాగా మాట్లాడాలి. హుందాగా వ్యవహరించాలి. మాటతీరు మనిషి హుందాతనం పెంచుతుంది. అవతలి వ్యక్తిపై ఎంతటి కసి ఉన్నా, వ్యతిరేకత ఉన్నా భాషతో జాగ్రత్తా ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అనుకుంటే..నిత్య జీవితంలో కూడా పత్రికల్లో వాడని భాషను వాడుతున్నారు. ఇష్టానుసారం మాటలు తూలుతున్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో అడ్డమైన తిట్లు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుష పదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. భాష విషయంలో ఈ మధ్య కెటిఆర్, జగన్ పోటీపడి విమర్శలు చేస్తున్నారు. పలు సందర్భాల్లో సిఎం రేవంత్ రెడ్డి కూడా కట్టుతప్పుతున్నారు. సిఎంగా ఆయనకు ఇది ఉచితం కాదు. మంత్రిగా, సిఎంగా చేసిన కెటిఆర్, జగన్‌లకుకూడా ఇది సరికాదు. మహిళానేత రోజా కూడా ఇలాగే మాట్లాడుతుంటారు. తాము పదవుల్లో ఉన్నా లేకున్నా జ్ఞానం లేకుండా మాట్లాడరాదు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విమర్శల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. రాజకీయ నాయకులు భాష వాడేప్పుడు నోరు జారరాదని మాజీ ఉపరాష్ట్రపతి వెక్కయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఆయన మాటలు మననంలోకి తీసుకోవాలి.



# సంజూ స్థానానికి ఎసరు




న్యూఢిల్లీ: కెప్టెన్‌గా తొలి సిరీస్‌లోనే ఇంగ్లండ్‌పై భారత జట్టును శుభ్‌మన్ గిల్ అద్భుతంగా నడిపించాడు. నాయకత్వ బాధ్యతలను సమర్థంగా నిర్వహించడంతోపాటు బ్యాటర్‌గానూ అదరగొట్టాడు. ఈనేపథ్యంలో. .ఏడాదిగా 'పొట్టి' జట్టుకు దూరంగా ఉన్న గిల్‌ను ఆసియా కప్ టీ20 టోర్నీకి టీమిండియాలో చోటు కల్పించడమేకాదు. .వైస-కెప్టెన్‌గానూ నియమించారు. మరోవైపు ఆసియా కప్‌నకు సంజూ శాంసన్ జట్టులో చోటు లభించింది. కానీ గిల్‌ను వైస్-కెప్టెన్ చేయడంతో తుది జట్టులో సంజూకు స్థానంపై చర్చ మొదలైంది. ఆసియా కప్‌లో భాగంగా ఒమన్‌తో జరిగే తొలి మ్యాచ్‌లో అభిషేక్ శర్మతో కలిసి గిల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఎక్కువగా ఉంది. తర్వాత బ్యాటింగ్ ఆర్డర్‌లో తిలక్ వర్మ, సూర్యకుమార్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ వస్తారు. ఈ క్రమంలో చూస్తే టాపార్డర్‌లో సంజూకు చోటెక్కడనే ప్రశ్న తలెత్తుతోంది. కాగా..టీ20 జట్టుకు గిల్‌ను ఎంపిక చేయడంపై మాజీ స్పిన్నర్ అశ్విన్ విమర్శల బాణాలు ఎక్కుపెట్టాడు. 'భవిష్యత్‌లో అన్ని ఫార్మాట్లకు గిల్‌ను కెప్టెన్‌గా జట్టు యాజమాన్యం భావిస్తుండొచ్చు. కానీ ఒకడే అన్ని ఫార్మాట్లకు సారథిగా ఉండనవసరంలేదు' అని వ్యాఖ్యానించాడు. 'గిల్‌ను వైస్-కెప్టెన్‌గా ప్రకటించడం విచారకరం. అతడు ఓపెనర్‌గా వస్తాడు. అందువల్ల సంజూ స్థానానికి ముప్పు ఏర్పడినట్టే' అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ ఫామ్ ప్రామాణికమైతే..టీ20 జట్టులో చోటుకు ఐపీఎల్ ప్రదర్శనే ప్రామాణికమని కోచ్ గంభీర్ గతంలో స్పష్టంజేశాడు. ఆ కోణంలో చూస్తే ఆసియా కప్‌నకు ఆ ఆటగాళ్లు ఎందుకు ఎంపిక కాలేదనే చర్చ నడుస్తోంది. శ్రేయాస్ అయ్యర్, సాయి సుదర్శన్, కేఎల్ రాహుల్, ప్రసిద్ధ్ కృష్ణ ఈసారి ఐపీఎల్‌లో ఎలా రాణించారో చూశాం. వీరెవరూ తాజా ఆసియా కప్ జట్టులో లేరు. ఇక ప్రసిద్ధ్ కృష్ణను కంటితుడుపుగా స్టాండ్‌బైగా ఎంపిక చేశారు.

# మైక్రోసాఫ్ట్‌లో ఇజ్రాయెల్ అలజడి
## 18 మంది ఉద్యోగులు అరెస్ట్




హమాస్ అంతమే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ సైన్యం మారణహోమం సృష్టిస్తోంది. వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే, ఈ దాడులు టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు ఇబ్బందికరంగా మారాయి. గాజాలో ఇజ్రాయెల్ సైన్యం పాల్పడుతున్న దారుణాలపై అమెరికాలోని మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు ఇటీవలే నిరసనకు దిగారు.కంపెనీ రూపొందించిన టెక్నాలజీని ఉపయోగించి ఇజ్రాయెల్ సైన్యం దారుణాలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు. తక్షణమే ఇజ్రాయెల్ సైన్యంతో ఉన్న సాంకేతిక సంబంధాలకు ముగింపు పలకాలని మైక్రోసాఫ్ట్‌ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆందోళనలతో అప్రమత్తమైన సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దాదాపు 18 మంది మైక్రోసాఫ్ట్ ఉద్యోగులను అరెస్ట్ చేశారు.ఇజ్రాయిల్ సైన్యం గాజాలో కార్యకలాపాలు నిర్వహించడానికి, పాలస్తీనియన్లపై నిఘా కోసం తమ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించడాన్ని నిరసిస్తూ మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. వాషింగ్టన్‌లోని రెడ్‌మండ్‌లోని కంపెనీ తూర్పు క్యాంపస్‌ను ఉద్యోగులు చుట్టుముట్టి నిరసన తెలిపారు. నిర్వహించడానికి, పాలస్తీనియన్లపై నిఘా సంస్థ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న రెడ్‌మండ్ పోలీసులు ఆగస్టు 20న మధ్యాహ్నం 12:15 గంటల సమయంలో ఆందోళన చేస్తున్న 18 మందిని అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో మైక్రోసాఫ్ట్ ప్రస్తుత, మాజీ ఉద్యోగులు ఉన్నట్లు తెలిసింది.నిరసనలకు కారణం..కాగా, ఉద్యోగుల నిరసనలకు ప్రధాన కారణం బ్రిటన్‌కు చెందిన 'ది గార్డియన్' పత్రికలో వచ్చిన ఓ కథనమే. 'ఇజ్రాయెల్ ఆర్మీ ఐడీఎఫ్ మైక్రోసాఫ్ట్ 'క్లౌడ్ సర్వీసులు' ఉపయోగించి గాజా, వెస్ట్ బ్యాంక్ ప్రాంతాల్లోని పాలస్తీనీయుల ఫోన్ కాల్స్‌ను పర్యవేక్షిస్తోందని పేర్కొంది. ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ వెల్లడించిన సమాచారం ప్రకారం.. మైక్రోసాఫ్ట్-ఇజ్రాయెల్ రక్షణ శాఖ మధ్య బలమైన ని తెలిపింది. 2023 అక్టోబర్‌లో జరిగిన హమాస్ దాడి తర్వాత.. ఇజ్రాయెల్ సైన్యంలో ఏఐ టెక్నాలజీ వినియోగం 200 రెట్లు పెరిగిందని ఆ నివేదిక పేర్కొంది. ఇజ్రాయెల్ సైన్యం గూఢచర్యం, లాంగ్వేజ్ ట్రాన్స్‌లేట్, డేటా విశ్లేషణ వంటి కార్యకలాపాల కోసం ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగిస్తుందని, ఆ సమాచారం చివరికి %ూ×% ఆధారిత టార్గెట్ సిస్టమ్‌కు చేరుస్తుందని ఆరోపణలు ఉన్నాయి. మైక్రోసాఫ్ట్ గతంలో చేసిన అంతర్గత దర్యాప్తులో అజూర్ లేదంటే ఏఐ వేదికలను ప్రజలకు హాని కలిగించేలా వాడినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని పేర్కొంది.ఉద్యోగుల నిరసనలతో సమీక్షిస్తున్న టెక్ కంపెనీ..!ఈ ఆరోపణలపై మైక్రోసాఫ్ట్ చర్యలు చేపట్టింది. దీనిపై అనే న్యాయ సంస్థ ద్వారా విచారణ చేపట్టినట్టు తెలిపింది. కంపెనీ తన సర్వీస్ రూల్స్ ఈ విధమైన వినియోగాన్ని అనుమతించదని కంపెనీ స్పష్టం చేసింది. ఇది తీవ్రమైన విషయమని.. ఈ విషయంలో పూర్తిస్థాయి దర్యాప్తు అవసరమని కంపెనీ పేర్కొంది. కానీ, ఉద్యోగులు మాత్రం ఈ వివరణతో సంతృప్తి చెందడం లేదు. కేవలం విచారణ చేయడం సరిపోదని.. కంపెనీ ఇజ్రాయెల్‌కు టెక్నాలజీ మద్దతు తక్షణమే ఆపాలని కోరుతున్నారు. గత కొన్ని నెలలుగా ఈ అంశంపై నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి.

# రోహిత్‌కు రెండో ర్యాంక్

### టాప్‌లోనే గిల్, అభిషేక్ ఐసీసీ ర్యాంకింగ్స్




**దుబాయ్:** ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాడు శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. బుధవారం విడుదల చేసిన తాజా ర్యాంకుల జాబితాలోని బ్యాటింగ్ విభాగంలో గిల్ 784 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు. చాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత భారత్ ఒక్క వన్డే కూడా ఆడలేదు. అయితే, పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌ను వెనక్కునెట్టిన రోహిత్ రెండో ర్యాంక్‌కు చేరుకోగా.. కోహ్లీ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా, ర్యాంక్‌లు విడుదల చేసినప్పుడు రోహిత్, కోహ్లీ పేర్లు కనిపించకపోవడంతో ఫ్యాన్స్ షాకయ్యారు. వీరిద్దరూ వన్డేలకు కూడా వీడ్కోలు పలికారనే ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, ఐసీసీ వీటికి ఫుల్‌స్టాప్ పెట్టింది. సాంకేతిక కారణాలతోనే వీరి ర్యాంక్‌లు కొంతసేపు కనిపించలేదని వివరణ ఇచ్చింది. బౌలర్ల విభాగంలో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడో ర్యాంక్‌కు పడిపోగా.. దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ టాప్‌నకు చేరుకొన్నాడు. టీ20ల్లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ టాప్-2లో కొనసాగుతున్నారు. కెప్టెన్ సూర్య కుమార్6వ, జైస్వాల్ 10వ స్థానాల్లో నిలిచారు.

# బెంగళూరులో యాపిల్ తొలి రిటైల్ స్టోర్ ఓపెనింగ్‌కి ముహూర్తం ఖరారు



దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ భారత్‌లో తన కార్యకలాపాలు మరింతగా విస్తరిస్తోంది. ఐ-ఫోన్లు, ఇతర ఉత్పత్తులకు భారత్ బెస్ట్ మార్కెట్‌గా నిలిచిన నేపథ్యంలో ఇండియాలో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. ఇక ఢిల్లీ, ముంబైలో రిటైల్ స్టోర్లను తెరిచిన సంస్థ.. ఇప్పుడు మూడో స్టోర్‌ను బెంగళూరు లో ఓపెన్ చేసేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ముహూర్తం కూడా ఖరారు చేసింది. వచ్చే నెల అంటే సెప్టెంబర్ 2వ తేదీన బెంగళూరులో తొలి రిటైల్ స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు యాపిల్ తాజాగా ప్రకటించింది. ఈ స్టోర్ బెంగళూరులోని ఫీనిక్స్ మాల్‌లో ఉంది. యాపిల్ కళ్లు చెదిరే డీల్..భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోన్న యాపిల్ సంస్థ.. బెంగళూరులో భారీ ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ ప్రకారం.. బెంగళూరు ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్‌కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్ లోనిభారీ ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకున్నట్లు ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్ సంస్థ డీల్ కుదుర్చుకుంది.9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం చొప్పున అద్దె పెంపుతో పార్కింగ్, మెయింటెనెన్స్ చార్జీలతో కలిపిమొత్తం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది. 2025 ఏప్రిల్ 3 నుంచి ఈ లీజు అమల్లోకి వచ్చింది. ఈ లీజు ఒప్పందంలో భాగంగా యాపిల్ రూ.31.57 కోట్లు డిపాజిట్ కూడా చేసింది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అతి పెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారుగా యాపిల్ నిలిచిన విషయం తెలిసిందే. సుమారు రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఫోన్లను ఎగుమతి చేసింది.

# ఆసియా కప్ కు ఇప్పటివరకు ఏయే దేశాలు తమ జట్లను ప్రకటించాయి




క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి సెప్టెంబర్ 28 వరకు యుఏఈలో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్‌తో సహా మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. అయితే, అన్ని జట్లు ఇంకా తమ స్క్వాడ్స్‌ను ప్రకటించలేదు. కొన్ని జట్లు మాత్రం ఇప్పటికే తమ జట్లను ఖరారు చేశాయి.ఆసియా కప్ 17వ ఎడిషన్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనుంది. భారత్, పాకిస్థాన్‌తో సహా మొత్తం 8 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటాయి. మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం ఇప్పటికే కొన్ని దేశాలు తమ జట్లను ప్రకటించగా, మరికొన్ని దేశాలు తమ స్క్వాడ్ వివరాలను ఇంకా వెల్లడించలేదు. భారత జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్‌గా శుభమన్ గిల్ ఎంపికయ్యారు. ఆసియా కప్ 2025లో పాల్గొనే జట్లు ఈసారి ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. వీటిని రెండు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూపులో 4 జట్లు ఉంటాయి. గ్రూప్ దశలో ప్రతి జట్టు తమ గ్రూపులోని ఇతర జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత, రెండు గ్రూపుల నుంచి టాప్-2 జట్లు సూపర్ 4 రౌండ్‌కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో ప్రతి జట్టు మిగిలిన మూడు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత టాప్-2 జట్లు సెప్టెంబర్ 28న దుబాయ్‌లో ఫైనల్‌లో తలపడతాయి.గ్రూప్ ఏ: భారత్, ఒమన్, యూఏఈ, పాకిస్థాన్‌గ్రూప్ బీ: ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్ఇప్పటివరకు టీమ్‌లను ప్రకటించిన దేశాలభారత్:స్క్వాడ్: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, రింకూ సింగ్. పాకిస్థాన్:స్క్వాడ్: సల్మాన్ అలీ ఆగా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫకర్ జమాన్, హారిస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం జూనియర్, సాహిబ్జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ అఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్.బంగ్లాదేశ్:స్క్వాడ్: లిటన్ దాస్ (కెప్టెన్), తంజిద్ హసన్ తమీమ్, మహ్మద్ నయీమ్ షేక్, సౌమ్య సర్కార్, మహ్మద్ పర్వేజ్ హుస్సేన్ ఇమాన్, తౌహీద్ హృదోయ్, జాకీర్ అలీ అనిక్, మెహదీ హసన్ మీరాజ్, షమీమ్ హసన్ పట్వారీ, నజ్ముల్ హసన్ శాంటో, రిషాద్ హసన్, షాక్ మెహదీ హసన్, తన్వీర్ ఇస్లాం, నాసుమ్ అహ్మద్, హసన్ మహ్మద్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్ సాకిబ్, మహ్మద్ సైఫుద్దీన్, నహిద్ రానా, ముస్తాఫిజుర్ రెహమాన్, షోరిఫుల్ ఇస్లాం, సయ్యద్ ఖాలిద్ అహ్మద్, నూరుల్ హసన్ సోహన్, మహీదుల్ ఇస్లాం భుయియాన్, సైఫ్ హసన్.ఆఫ్ఘనిస్తాన్:స్క్వాడ్: రషీద్ ఖాన్ (కెప్టెన్), రెహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), సదీకుల్లా అటల్, వఫివుల్లా తరీ?ల్, ఇబ్రహీం జద్రాన్, దర్వేష్ రసూలీ, మహ్మద్ ఇషాక్, మహ్మద్ నబీ, నంగ్యాల్ ఖరోటి, షర్ఫుద్దీన్ అష్రఫ్, కరీం జనత్, అజ్మతుల్లా ఒమర్ జాయ్, గుల్బదిన్ నయీబ్, ముజీబ్ జద్రాన్, ఎ.ఎం. గజ్నఫర్, నూర్ అహ్మద్, ఫజల్ హక్ ఫారూఖీ, నవీన్-ఉల్-హక్, ఫరీద్ మాలిక్, సలీమ్ సఫీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, బషీర్ అహ్మద్.ఇంకా తమ జట్లను ప్రకటించని దేశాలుఆసియా కప్ 2025 కోసం ఒమన్, యూఏఈ, శ్రీలంక, హాంకాంగ్ జట్లు తమ స్క్వాడ్‌లను ఇంకా ప్రకటించలేదు. అభిమానులు ఈ జట్ల ప్రకటనల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# బీమాకు జీఎస్టీ ఊరట వ్యక్తిగత లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీదారులకు ప్రయోజనం




ప్రీమియంలపై పన్ను ఎత్తివేతకు రాష్ట్రాలు ఒకే త్వరలో వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మినహాయింపు దక్కనున్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రాలు జై కొడుతున్నట్టు బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య, జీవిత బీమాలపై ఏర్పాటైన రాష్ట్ర మంత్రుల బృందం (జీవోఎం) కన్వీనర్ సామ్రాట్ చౌధరి తెలిపారు. తెలం గాణ, ఏపీ సహా 13 రాష్ట్రాల మంత్రులు సభ్య లుగా ఉన్న ఈ జీవోఎం బుధవారం ఇక్కడ సమావేశమైంది. ఈ సందర్భంగానే సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. కాగా, ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ పడుతున్న విషయం తెలిసిందే. అయితే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో వచ్చే నెలలో జరుగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోవచ్చని అంటున్నారు. పాలసీ దారులే లాభపడాలి'ఈ ప్రతిపాదనకు దేశం లోని దాదాపు అన్ని రాష్ట్రాలు మద్దతు పలికా యి. అయితే జీఎస్టీ మినహాయింపు ప్రయో జనం.. కంపెనీలకుగాక, కష్టమర్లకే అందాలని, అందుకోసం ఓ యంత్రాంగాన్ని తేవాలని కోరాయి' అని జీవోఎంలో సభ్యత్వం ఉన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అయితే జీఎస్టీ కౌన్సిల్ ఈ అంశంపై ఓ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. కాగా, వ్యక్తిగత బీమా పాలసీలకు జీఎస్టీ మినహాయింపుతో ఏటా దాదాపు రూ.9,700 కోట్ల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆరోగ్య బీమా ప్రీమియంలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.8,262.94 కోట్ల జీఎస్టీని వసూలు చేశాయి. అలాగే హెల్త్ రీఇన్సూరెన్స్ ప్రీమియంలపై రూ.1,484.36 కోట్లు వసూలు చేశాయి. ఇక జీఎస్టీ మండలికి జీవోఎం తమ నివేదికను ఈ ఏడాది అక్టోబర్ ఆఖరుకల్లా అందించాల్సి ఉన్నది. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, ఆందోళనల్నీ ఈ నివేదికలో పొందుపర్చినట్టు సామ్రాట్ చౌధరి తెలిపారు. ఇదిలావుంటే పంద్రాగస్టు రోజున కేంద్రం ప్రకటించిన తర్వాతి తరం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగానే ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై జీఎస్టీ ఎత్తివేత ప్రతిపాదన అని చెప్తున్నారు. ఇప్పటికే జీఎస్టీ స్లాబులను 4 నుంచి 2కు తగ్గించాలని కేంద్రం ప్రతిపాదించిన సంగతి విదితమే. ప్రస్తుతమున్న 5, 12, 18, 28 శాతం స్లాబుల్లో 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులను 5 శాతం స్లాబులోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులను 18 శాతం స్లాబులోకి మార్చి ఆయా (12, 28) స్లాబులను తొలగించాలని చూస్తున్నారు. మిగిలేవి 5 శాతం, 18 శాతం స్లాబులే. మెరిట్, స్టాండర్డ్ ఆధారంగా వస్తూత్పత్తులను వర్గీకరించబోతున్నారు. పొగాకు ఉత్పత్తులు, లగ్జరీ కార్లు, బైకులు తదితరాలపై 40 శాతం జీఎస్టీ ఉంటుంది. వీటన్నిటిపై చర్చించేందుకే తాజా జీవోఎం భేటీ జరిగింది.నష్టపరిహార సెస్సుపై తొలుత ఐదేండ్లను కున్నా కరోనాతో మారిన పరిస్థితుల దృష్ట్యా వచ్చే మార్చి 31దాకా పొడిగించారు. కరోనాతో జీఎస్టీ ఆదాయం పడిపోయిందని, అయినప్పటికీ రాష్ట్రాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉన్నందున.. అప్పులు చేసి కడుతున్నామని, వాటిని తీర్చేందుకే నష్టపరిహార సెస్సు అమలును పెంచామని మోదీ సర్కారు చెప్తున్నది. ఈ నేపథ్యంలో గడువు దాటిన తర్వాత సెస్సు సంగతి ఏంటన్నదానిపై ఈ మేరకు ఏర్పాటైన జీవోఎం చర్చిస్తున్నట్టు సమాచారం. అయితే మరో రెండేండ్లు పొడిగించవచ్చన్న అంచనాలున్నాయి. కానీ రికార్డు స్థాయిలో నెలవారీ జీఎస్టీ వసూళ్లు నమోదవుతున్న దృష్ట్యా ఈ ఊహాగానాలకు ప్రాధాన్యత ఏర్పడుతున్నదిప్పుడు.

# విశ్వంభర రిలీజ్ డేట్ చెప్పిన చిరు జాప్యానికి కారణం ఇదేనంటూ మెగాస్టార్ క్లారిటీ

మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' . ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న వశిష్ఠ (బింబిసార ఫేమ్) దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడింది.వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. కాని అప్పుడు మూవీ రిలీజ్ కాలేదు. కనీసం తర్వాత రిలీజ్ డేట్ కూడా చెప్పలేదు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు.క్వాలిటీ ఔట్‌పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. అయితే చిరంజీవి బర్త్ సందర్భంగా మూవీ టీజర్‌ని ఈ రోజు సాయంత్రం 6.06ని.లకి టీజర్ విడుదల చేయబోతున్నారు. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పుకొచ్చారు.మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. "మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం,




స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పుకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.

# తిరుమలలో శోభిత చేయి విడవని నాగ చైతన్య ఫొటోల కోసం ఎగబడ్డ భక్తులు

సినిమా ఇండస్ట్రీకి చెందిన నటీనటులు పెళ్లైన తర్వాత జీవిత భాగస్వాములతో కలిసి పుణ్యక్షేత్రాలు సందర్శించడం సాధారణం. అయితే, ఈ రోజు ఉదయం హీరో నాగచైతన్య తన భార్య శోభిత ధూళిపాళ్లతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. నాగచైతన్య%-%శోభిత జంట సామాన్య భక్తుల లాగే క్యూ లైన్‌లో నిలబడి దర్శనానికి వెళ్లారు. వీడియోలో నాగచైతన్య సంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించగా, శోభిత ఎరుపు రంగు చీరలో, నుదుటిన బొట్టు, చేతులకు గాజులతో అచ్చ తెలుగింటి ఆడపిల్లలా కనిపించారు. ఆమె ధరించిన చీర, పాపిట సింధూరం చూసి నెటిజన్లు "సింప్లిసిటీకి ప్రత్యేక నిర్వచనం శోభిత" అంటూ కామెంట్లు చేస్తున్నారు. సెలబ్రిటీలు అయినా సామాన్య భక్తుల్లాగే దర్శనానికి వెళ్లిన విధానం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. అందుకే ఈ జంటపై ప్రశంసల వర్షం కురుస్తోంది. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో వారిరువురు శ్రీవారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. భార్య శోభిత చేయి విడవకుండా హీరో చైతూ నడవడం అందరి దృష్టిని ఆకర్షించింది. దర్శనం అనంతరం నాగచైతన్య, శోభిత ఆలయ నుంచి



బయటకు రాగా.. చూడటానికి భక్తులు ఎగబడ్డారు. వారితో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.నాగచైతన్య, సమంత విడాకుల తర్వాత శోభితతో డేటింగ్ చేస్తున్నారని పలు వార్తలు రావడం, అనంతరం గతేడాది డిసెంబర్‌లో అన్నపూర్ణ స్టూడియోలో పెళ్లి వేడుక చేసుకోవడం మనం చూశాం. అయితే తాజాగా తిరుమల దర్శనంతో మరోసారి ఈ జంట సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నారు. సినిమాల విషయానికి వస్తే 'తండేల్' సినిమాతో హిట్ కొట్టిన నాగచైతన్య ప్రస్తుతం కార్తీక్ వర్మ దండు డైరెక్షన్‌లో %చీజ%24 వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా చేస్తున్నారు. ఇందులో హీరోయిన్‌గా శ్రీలీల లేదా పూజా హెగ్డేను తీసుకునే చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. ఇక శోభిత ప్రస్తుతం తమిళ డైరెక్టర్ పా. రంజిత్ తెరకెక్కిస్తున్న వేట్టవం చిత్రంలో నటిస్తున్నట్టు సమాచారం. అంతేకాక, సురేష్ ప్రొడక్షన్ బ్యానర్‌లో ఓ లేడీ ఓరియంటెడ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రంలో నటిస్తున్నట్టు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ఆ రెండింటికీ సమ ప్రాధాన్యం.. అందుకే సినిమాలు తగ్గించా : సమంత

స్టార్ నటి సమంత (%ఖుఝుత్ష్ఖు%) గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. అందం, అభినయంతోపాటూ అద్భుతమైన నటనతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన ఫ్యాషన్‌తోనూ అందరినీ ఆకట్టుకుంటుంటుంది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటూ అభిమానులకు నిరంతరం టచ్‌లో ఉంటోంది. అయితే, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సామ్.. సినిమాలు చేయడాన్ని కాస్త తగ్గించిన విషయం తెలిసిందే. ఆ మధ్య ఏడాది గ్యాప్ తీసుకున్న ఈ స్టార్.. మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. అయినప్పటికీ గతంతోపోలిస్తే చాలా తక్కువ ప్రాజెక్టులకు మాత్రమే సైన్ చేసింది. అందుకు గల కారణాన్ని సామ్ తాజాగా వెల్లడించింది. గ్రాజియా ఇండియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. 'ఎన్ని సినిమాలు చేశామనేది కాదు, ఎంత మంచి చిత్రాలు తీశామనేది ముఖ్యం. 15 ఏళ్లుగా ఇండస్ట్రీలో ప్రయాణం చేస్తూ ఎన్నో అనుభవాలు నేర్చుకున్నాను. గతంతో పోలిస్తే నాలో చాలా మార్పు వచ్చింది. గొప్ప పనులు చేసే స్థాయికి చేరుకున్నాను. ఇప్పటి వరకూ నేను చేసిన సినిమాలు, సిరీస్‌లు గుర్తింపు కోసమో, సక్సెస్ కోసమో చేసేవి కావు. అవన్నీ నా మనసుకు దగ్గరగా ఉన్నవి. ఇప్పుడు వర్క్ ప్లానింగ్‌లో మార్పు చేసుకున్నాను. ఫిట్‌నెస్, సినిమాలు రెండింటికీ సమ ప్రాధాన్యం ఇస్తున్నాను. శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నాను. నా శరీరం చెప్పేది వినడం నేర్చుకున్నా. మంచి చిత్రాలు తీశామనేదిఅందుకే ఇకపై తక్కువ సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను. ఒకేసారి ఐదు



ప్రాజెక్ట్‌లు చేయను. ప్రాజెక్ట్‌ల సంఖ్య తగ్గినా వాటి నాణ్యత మాత్రం పెరుగుతుంది. మంచి సినిమాలతోనే ప్రేక్షకుల ముందుకు వస్తాను' అని సామ్ చెప్పుకొచ్చింది.

# ఎన్టీఆర్ సినిమా కోసం హైదరాబాద్‌లో భారీ సెట్

కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సినిమాలు చాలా గ్రాండియర్ గా ఉంటాయి. డార్క్ థీమ్ తో సినిమాలు తీయడమంటే ఈ డైరెక్టర్ కు చాలా ఇష్టం. ఈ క్రమంలో కేజీఎఫ్ , సలార్ ల తర్వాత ప్రశాంత్ నీల్ జూనియర్ ఎన్టీఆర్ తో కొత్త సినిమా చేస్తున్నాడు. తారక్ అభిమానులు కూడా ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాగ ఈ సినిమా కోసం దాదాపు 15 కోట్ల రూపాయలతో ఓ సెట్ వేస్తున్నారు. ఇది విన్న సినీ అభిమానులు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ఎందుకంటే ఈ బడ్జెట్ లో 'కాంతార' లాంటి సినిమా తీయవచ్చు. అవును 400 కోట్లు సాధించిన 'కాంతార' సినిమా బడ్జెట్ కూడా దాదాపు 15 కోట్ల రూపాయలే. 'వార్ 2' ప్రమోషన్ కు ముందు, జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ తో కలిసి పనిచేయడం ప్రారంభించాడు. అయితే మధ్యలో కొంత విరామం తీసుకుని 'వార్ 2' ని ప్రమోట్ చేశాడు. హృతిక్ రోషన్ కూడా ఈ సినిమాలో నటించాడు.ప్రస్తుతం ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ ఉత్తర కన్నడలోని కుంటాలో జరుగుతోందని తెలుస్తోంది. ఇక్కడ ఒక ఫ్యాక్టరీ సెట్ నిర్మించారు. 10 రోజులకు పైగా షూటింగ్ ఇక్కడే జరిగింది. ఈ భాగంలో అవుట్‌డోర్ షూటింగ్ జరిగిందో లేదో తెలియదు. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్




హైదరాబాద్‌లో షూటింగ్‌లో పాల్గొంటారు. హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో 15 కోట్ల రూపాయల వ్యయంతో ఒక ఇంటి సెట్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సెప్టెంబర్ నాటికి ఈ మూవీ షూటింగ్ తదుపరి షెడ్యూల్ ప్రారంభమవుతుంది. ఇక ఎన్టీఆర్ కూడా ప్రస్తుతం రెస్ట్ మోడ్ లో ఉన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం విరామంలో ఉన్నారు. వినాయ చవితి తర్వాత తిరిగి అతను ప్రశాంత్ నీల్ సినిమాలో జాయిన్ కానున్నట్లు సమాచారం. కాగా మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి 'డ్రాగన్' అనే టైటిల్ పరిశీలనలో ఉందని ఫిల్మ్‌నగర్ టాక్.

# యాటకు కదిలే ఘాటీ

తనదైన దారిలో వెళ్తూనే, తనకుతాను కొత్తగా ఆవిష్కరించుకునేందుకు దర్శకుడు క్రిష్ (జాగర్లమూడి రాధాకృష్ణ) చేసిన ప్రయత్నమే 'ఘాటీ'. చాలామందికి తెలియని ఓ ప్రపంచాన్ని ఈ సినిమాలో చూపించబోతున్నారు క్రిష్. ఉత్తరాంధ్రలో గంజాయిని, ఒకచోటు నుంచి మరొక చోటుకు తరలించే ఓ తెగ జీవన విధానాన్ని ఈ సినిమాలో చూపించనున్నారాయన. అనుష్కశెట్టి ప్రధాన పాత్ర పోషించిన ఈ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామాలో విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. 'దస్సోరా.. దస్సోరా.. హూ.. తూరుపు కనుమల నడుమింటి.. కారడవుల్లో కాలెట్టి.. సిరుతై ఉరికే యమ జట్టీ.. యాటకు కదిలే ఘాటీ..' అంటూ ఘాటీల జీవన విధానానికి అద్దం పట్టేలా ఈఎస్ మూర్తి రాసిన ఈ పాటను సాగర్ నాగవెల్లి స్వరపరచగా, గీతా మాధురి, సాకేత్, శృతి రంజనీ ఆలపించారు. అనుష్క, విక్రమ్‌ప్రభు, ఇంకొందరు ఘాటీలు కలిసి




గంజా సీక్రెట్‌గా ట్రాన్స్‌పోర్ట్ చేస్తూ, పోలీసుల నుంచి తప్పించుకున్న సీన్స్ ఈ పాటలో కనిపిస్తున్నాయ్. వైవిధ్యమైన యాక్షన్ డ్రామా ఇదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, కెమెరా: మనోజ్‌రెడ్డి కాటసాని.

# వెంకీలో అంత బాగా నవ్వించిన కమెడీయన్‌కి పెరాలసిస్ వచ్చిందా.

తెలుగు సినిమా ప్రేక్షకులకు చిరపరిచితమైన కమెడియన్ రామచంద్ర ప్రస్తుతం ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నాడు. కామెడీ టైమింగ్‌తో ఎన్నో సినిమాల్లో నవ్వులు పూయించిన ఈ నటుడికి ఇటీవల పక్షవాతం (పెరలాసిస్) రావడం సినీ ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసింది. రామచంద్ర "వెంకీ" సినిమాలో రవితేజ ఫ్రెండ్స్ గ్యాంగ్‌లో ఓ సభ్యుడిగా కనిపించి తన యాస, కామెడీ డైలాగ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించాడు. తరువాత "గౌతమ్ %ూూజ%" సినిమాలో కూడా తన కామెడీ టైమింగ్‌తో గుర్తింపు తెచ్చుకున్నాడు. సినీ కెరీర్ ప్రారంభంలో అతని పాత్రకి తక్కువ డైలాగులు ఉన్నా పక్కా కామెడీ పంచ్‌లు వేసే నటుడిగా దాదాపు అందరు స్టార్ హీరోల చిత్రాల్లో కనిపించాడు.అయితే కాలక్రమంలో అవకాశాలు తగ్గిపోయి, ఇటీవల డీజే టిల్లు, సార్ వంటి చిత్రాల్లో చిన్నపాత్రల్లో మాత్రమే



కనిపించాడు.ఇటీవల ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూకు హాజరైన రామచంద్ర, ఆరోగ్య విషయాలు వెల్లడిస్తూ భావోద్వేగానికి గురయ్యాడు. "ఒక 15 రోజుల క్రితం ఓ డెమో షాట్ కోసం వెళ్లాను. అక్కడే సడెన్ గా చేతులు, కాళ్లు లాగేయడం మొదలయ్యాయి. వెంటనే షూట్ వదిలేసి వచ్చేశాను." అని చెప్పాడు. రెండు రోజులకు డాక్టర్ దగ్గరికి వెళ్లాక స్కాన్ చేయించుకోగా, అప్పుడే చెప్పారు, ఇది పక్షవాతమని. బ్రెయిన్‌లో రెండు క్లాట్స్ ఉన్నాయని చెప్పారు. వాటివల్లే లెఫ్ట్ హ్యాండ్, లెగ్ పనిచేయడం ఆగిపోయాయి. క్లాట్స్ తగ్గితే మళ్లీ తిరిగి బాగవుతుం దని చెప్పారు. ప్రస్తుతం మందులతో ట్రీట్‌మెంట్ తీసుకుంటు న్నాను." అని ఎమోషన ల్‌గా చెప్పారు. ఆర్థికంగా కూడా చాలా బలహీనంగా ఉన్న రామచంద్ర, ప్రస్తుతం చికిత్స ఖర్చులను భరించేందుకు ఇబ్బందులు పడుతున్నట్టు తెలు స్తోంది. ఇప్పటికే పలువురు నెటిజన్లు, యూ ట్యూబ్ ప్రేక్షకులు ఆయన ఆరోగ్యానికి సంబం ధించిన వీడియో చూసి, ఆర్థిక సాయం చేయా లని సోషల్ మీడియాలో పిలుపు ఇస్తున్నారు. సినీ ప్రముఖులు కూడా స్పందించి సహాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794